
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 57 విశాఖపట్నం, 06 డిశంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## '70ఏళ్లుగా ఉన్న అలవాటు-తేలిగ్గా వదులుకోరు'



మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఫలితాలపై భాజపా, కాంగ్రెస్ మధ్య సామాజిక మాధ్యమాల్లో మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ రాష్ట్రాల్లో భాజపా విజయంపై కొందరు కాంగ్రెస్ అనుకూలురు వివాదాస్పద వ్యా ఖ్యలు చేశారు. వీటికి భాజపా నేతలు గట్టిగా బదులిస్తున్నారు. తాజాగా దీనిపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ - హస్తం పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

"తమ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) అహంకారం, అబద్ధాలు, నిరాశావాదం, అజ్ఞానంతో వారు బహుశా ఆనందంగానే ఉండి ఉంటారు. కానీ, వారి విభజన సిద్ధాంతంతో మనం జాగ్రత్తగా ఉండాలి. అది 70 ఏళ్లుగా వారికి అలవాటైన పద్ధతి. అంత సులువుగా వదిలిపెట్టలేరు" అని మోదీ ప్రజలను హెచ్చరించారు. కానీ, ఇప్పుడు ప్రజలు మరింత విజ్ఞతతో వ్యవహరిస్తున్నారని, అందు వల్ల మున్ముందు మరిన్ని ఘోర పరాభవాలకు వారు (కాంగ్రెస్) సిద్ధంగా ఉండాలని ప్రధాని ఎద్దేవా చేశారు.

అయితే, ఈ పోస్టుకు ప్రధాని 'హెచ్చరిక'ను సూచించే, నవ్వుతున్న ఎమోజీలను జత చేశారు. దీంతో మోదీ

(మిగతా 2లో)

# అల్లకల్లోలమైన అంబేద్కర్ కోనసీమ

## ముంచేసిన మిచౌంగ్ తుఫాను

తుఫాన్ ప్రభావం నష్టంపై కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పందించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పని చేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే రెండు రోజులు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాము అని తెలిపారు. నేడు కూడా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని స్కూళ్లకు సెలవు ప్రకటిస్తున్నాం అన్నారు. విద్యార్థులు ఎవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పంట నష్టం వాటిల్లిన ప్రతి రైతుని ప్రభుత్వం ఆదుకుంటుందని, తగిన నష్ట పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. 1,50,000 ఎకరాల్లో రైతులు పంట పండిస్తే 15,000 ఎకరాల ధాన్యం ఇప్పటికే మిల్స్‌కి తరలించారని వెల్లడించారు. రైతులు భయపడాల్సిన అవసరం లేదనీ, తడిసిన ధాన్యాన్ని బోయిలర్స్ మిల్స్‌కి పంపడం జరుగుతుందనీ తెలిపారు. మత్స్యకారుల వేట నిషేధానికి సంబంధించిన నష్టపరిహారాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.



అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరంలో మిచౌంగ్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో మండల ఓడరేవు సముద్రం వద్ద 10 అడుగుల మేర సముద్రపు అలలు ఎగిసిపడుతున్నాయి. బాపట్ల వద్ద తీరం తాకిన నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తున్నాయి. తీర ప్రాంతం అలల ఉధృతి అధికమవడంతో ఆ ప్రాంతం మొత్తం అలకల్లోలంగా మారింది. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తే ఎలా ఉంటుందో

(మిగతా 2లో)

## వచ్చే నెల 6, 7 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షల నిర్వహణపై టీఎస్పీఎస్సీ శరవేగంగా పనులు ప్రారంభించింది. జనవరి 6, 7 తేదీల్లో గ్రూప్2 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు టిఎస్పీఎస్సీ ప్రకటించింది. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి సోమవారం నాంపల్లిలోని టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో కమిషన్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ తదితరాంశాలపై చర్చించడం జరిగింది. ఈ ఏడాది ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగాల్సి ఉండగా, అభ్యర్థుల కోరిక మేరకు కమిషన్ పరీక్షను వాయిదా వేసింది. తిరిగి నవంబర్ 2, 3 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామని కమీషన్ ప్రకటించింది. అయితే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కారణంగా మరోసారి గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడ్డాయి.

ఆ వాయిదా పడ్డ పరీక్షలను వచ్చే నెల 6, 7తేదీల్లో నిర్వహించనున్నట్లు కమీషన్ పేర్కొంది. ఈ క్రమంలో పరీక్ష నిర్వహణ,

(మిగతా 2లో)

## కమనీయం అప్పన్న కల్యాణం

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనాలతో కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి- 7న ప్రమాణస్వీకారం

హైదరాబాద్: తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెర పడింది. సీఎం పదవికి టీపీసీసీ అధ్యక్షుడు రే వంత్‌రెడ్డి పేరును ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో పార్టీ అగ్రనేతలతో జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పరిణామాలు, సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. డిసెంబర్ 7న ఆయన ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు.



ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో ఇప్పటివరకు ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై ఇవాళ సుదీర్ఘంగా చర్చించిన అగ్రనేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక

(మిగతా 2లో)

## ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు చేపట్టండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-4 నందు గల జివిఎంసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నాల్గవ జోన్ పరిధిలోని జివిఎంసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో గల ప్రపథమ స్టేడియం ఇందిరా ప్రియదర్శిని స్టేడియమని, నగరంలో గల ప్రజలకు, క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ఈ స్టేడియం ఎంతో ఉపయోగపడుతూ ఉందని, దీనిని ఆధునీకరణతో మరింత అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్టేడియం నందు పలు చోట్ల మరమ్మతులు ఉన్నందున వాటి పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్యాలరీ మరమ్మత్తులను, స్టెయిర్ కేస్, ఫ్లోరింగు పనులు, గ్యాలరీలను అందమైన పెయింటింగ్‌లతో, కామెంట్రీ బ్లాక్ మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలని, అవసరమైనచోట చైన్ లింక్ మెస్ ఏర్పాటు చేయాలని, స్టేడియంలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని, స్టేడియం అంతా మంచి ల్యాండ్ స్కేప్‌తో, పచ్చదనం నిండి ఉండేలా అందమైన మొక్కలు నాటాలని, 05 సంవత్సరాలకు స్టేడియం కార్యకలాపాలు మరియు నిర్వహణ పనులు చేపట్టుట కొరకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరావును కమిషనర్ ఆదేశిస్తూ, క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగించేలా స్టేడియంను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ధీటుగా అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. స్టేడియం నందు 24 గంటలు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని

(మిగతా 2లో)

## బిజినెస్ బై బ్రాహ్మిన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బిజినెస్ బై బ్రాహ్మిన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 10న, ఆదివారం విశ్వనాథ్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాసిటికల్ సైన్స్ కాలేజీ, ఆనందపురం సొంట్యాం రోడ్డు విశాఖపట్నంలో దాదాపు 1000 మంది బ్రాహ్మణ వ్యాపారస్తులను కలుపుతూ కార్తీక వన సమారాధన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేస్తున్నారు.

బిజినెస్ బై బ్రాహ్మిణ్ ఉత్తరాంధ్రలోని బ్రాహ్మణ వ్యాపారులను కలుపుతూ ఒకరికొకరు పరిచయాలను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవటాని ఈ బిజినెస్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఆటలు సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉదయం టీ కాఫీ టిఫిన్, మధ్యాహ్నం చక్కటి విందు భోజనం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు బ్రాహ్మణ వ్యాపారుల అభివృద్ధి ధ్యేయంగా తమ సొసైటీ అనేక కార్యక్రమాలను చేస్తుందని బిజినెస్ బై బ్రాహ్మిన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పరిమి గిరి పత్రికా సమావేశంలో తెలిపారు.

విశాఖపట్నం వేదికగా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి హైదరాబాద్ మరియు విజయవాడ నుంచి దాదాపు 1000 మంది మంది బ్రాహ్మణ వ్యాపారులు ఈ కార్యక్రమానికి తరలి వస్తున్నారని అలాగే బ్రాహ్మణ వ్యాపారులకు 2 లక్షల వరకు తక్షణం రుణాలు, కొత్త వ్యాపార అవకాశాలు, 40 Stalls వస్తు ప్రదర్శన ఏర్పాట్లు తోపాటు రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణ వ్యాపారులస్తులు చిన్న వ్యాపారం నుంచి పెద్ద వ్యాపారులు విచ్చేసి ఒకరికి ఒకరు సహాయ సహకారాలను అందించుకోవడం వారి వ్యాపారం కూడా విస్తృత పరుచుకోవడం కోసం ఈ బ్రాహ్మణ వ్యాపారుల ఆత్మీయ కలయిక మరియు కార్తీక వన సమారాధన ఏర్పాటు య్యొక్క ముఖ్య ఉద్దేశమని సొసైటీ ప్రెసిడెంట్ బుర్రా ఫణి చంద్ర తెలిపారు.

ఉత్తరాంధ్రలో ఉన్న బ్రాహ్మణ వ్యాపారస్తులు, వారి కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు ఈ ఐకమత్య కార్యక్రమంలో పాలుపంచుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడంలో **బిజినెస్ బై బ్రాహ్మిన్** మీ వెనక ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణ హైకోర్టు అడ్వకేట్లు, డాక్టర్స్, సినిమా యాక్టర్స్, రాజకీయ నాయకులు విచ్చేస్తున్నారని పిక్నిక్ కమిటీ ఛైర్మన్ చెరువు రామకోటయ్య తెలిపారు.

ఉత్తరాంధ్రలోనున్న బ్రాహ్మణ సోదరీ సోదరీమణులు కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్పంచుకోవాలని బ్రాహ్మణుల కలయికు అన్ని ఏర్పాట్లు చేసామని పరిమి నాగేంద్ర తెలిపారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గంటి రవి, రాజేశ్వరరావు, విద్యాసాగర్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపుల ఆలస్యంపై పార్లమెంటులో కేంద్ర ఉక్కుశాఖ మంత్రిని పశ్నించిన ఎంపీ జీవీఎల్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపుల ఆలస్యంపై, విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలపై బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాజ్యసభలో ఉక్కు శాఖ మంత్రికి పలు ప్రశ్నలు సంధించారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు చెల్లింపు ఆలస్యంపై జీవీఎల్ ప్రశ్న**

గత కొన్ని నెలలుగా ఉద్యోగులకు జీతాల చెల్లింపులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయనీ ఆలస్యానికి గల కారణాలను జీవీఎల్ ప్రశ్నించగా ఉక్కు శాఖ మంత్రి సమాధానమిస్తూ సాధారణంగా ఉద్యోగులకు నెలకు జీతం చెల్లింపులు తరువాతి నెల మొదటి రోజున చేయబడతాయనీ ఈ సంవత్సరం సెప్టెంబరు, మరియు అక్టోబర్ నెలల్లో ద్రవ్యత పరిమితుల కారణంగా జీతాల చెల్లింపులు తరువాతి నెల మొదటి వారంలో చేయబడ్డాయనీ మంత్రి సమాధానమిచ్చారు.

ఎంపీ జీవీఎల్ అడిగిన మిగిలిన ప్రశ్నలకు సమాధానంగా ఉక్కు మంత్రి కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ రిజర్వేషన్ మార్గం ద్వారా ఐరన్ ఓర్ బ్లాక్‌ను కేటాయించాలని ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిందనీ, అదనంగా, ఆర్ఐఎన్ఎల్ ఆర్థిక పని తీరును మెరుగుపరచడానికి వ్యయాల తగ్గింపు, మరియు ఉక్కు ఉత్పత్తి మరియు విక్రయాలలో పెరుగుదలను సాధించడానికి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి మిశ్రమాన్ని ఆప్టిమైజేషన్ చేయడం, ఖర్చులను తగ్గించడానికి బొగ్గు మిశ్రమంలో స్వదేశీ కోకింగ్ బొగ్గు శాతాన్ని పెంచడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలియచేశారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### '70ఏళ్లుగా ఉన్న అలవాటు.. తేలిగ్గా వదులుకోరు'

పోస్ట్‌ను చూసి నెటిజన్లు ఆశ్చర్యపడుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

ఇదిలా ఉండగా, మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో విపక్షాలకు మోదీ నిన్న కీలక సూచనలు చేసిన విషయం తెలిసిందే. ఓటమి తాలుకూ అసహనాన్ని పార్లమెంట్‌లో చూపించొద్దని హితవు పలికారు. వ్యతిరేకతను వీడితేనే వారిపై ఉన్న ప్రజా దృక్పథం మారుతుందని అన్నారు.

### అల్లకల్లోలమైన అంబేద్కర్ కోనసీమ

తెలుసా, సముద్ర తీరంలో రాకాసి అలలు ఎగసిపడుతుంటే ఎలా ఉంటుందో తెలుసా? తుఫాను ప్రభావంతో మంగినిపూడి బీచ్ దగ్గర దాదాపుగా అటువంటి పరిస్థితి కనిపిస్తోంది. మెరైన్ పోలీసులతో పాటూ స్థానిక పోలీసులు సంయుక్తంగా స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసుకుని, రిలీఫ్ ఆపరేషన్స్ షురూ చేశారు. చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నారు.

### వచ్చే నెల 6, 7 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

సౌకర్యాలు, నిబంధనలు తదితర అంశాలపై 33 జిల్లాల కలెక్టర్లకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలను ఈ డిసెంబర్ 7వ తేదీలోగా ఖరారు చేసి టీఎస్పీఎస్సీకి నివేదించాలని ఆదేశించడం జరిగింది.

ముందుగా గుర్తించిన పరీక్షా కేంద్రాల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే వారికి తెలియజేయాల్సిందిగా పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో తప్పనిసరిగా సీసీ ఫుటేజీ ఉండాలని, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ తెరిచి అక్కడే పంపిణీ చేయాలని వివరించారు. ఇంకా వీటితో పాటు ఓఎంఆర్ షీట్లను లెక్కించి ప్యాక్ చేసి సీలు వేయాలని కూడా అధికారులకు వివరించడం జరిగింది.

### ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు చేపట్టండి

జోనల్ కమిషనర్ శివప్రసాద్ ను కమీషనరు ఆదేశించారు.

అనంతరం జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తుఫాన్ వలన వర్షాలు పడుతున్నందున, రోడ్డు పైకి వ్యర్థాలు వస్తున్నందున, ఆ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అలాగే రోడ్లపై మొక్కలు, చెట్లు ఏవైనా పడి ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని ఆదేశించారు. తుఫాను వలన వర్షాలు అధికంగా పడుతున్నందున అధికారులు కాలువలలో పూడికలు, అడ్డంకులు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు సంతోషి, శేఖర్ బాబు, ఎసిపి వినయ ప్రసాద్, ఎ.ఎం.ఒ.హెచ్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి- 7న ప్రమాణస్వీకారం

చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

అనుముల రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మించారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రాంచంద్రమ్మ. వనపర్తిలో పాలిటెక్నిక్ చేశారు. తొలుత 2002లో తెరాస(ప్రస్తుత భారాస)లో చేరారు. ఆ పార్టీలో కొంతకాలమే కొనసాగారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారి 2006లో జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తన సొంతూరైన కొండారెడ్డిపల్లి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నా.. కల్వకుర్తి నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి.. జడ్పీటీసీ సభ్యునిగా గెలుపొందడం విశేషం. అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో దాదాపు 100 ఓట్ల ఆధిక్యమున్న అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు.

ఆ తర్వాత 2008లో రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగిన ఆయన.. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై 6,989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో 14,614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శాసనసభా పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో భారాసకు వ్యతిరేకంగా పోరాడారు. 2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. 2019 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు. 2021లో పీసీసీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన రేవంత్.. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపును తీసుకొచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనలతో నెల రోజుల్లో ఏకంగా 83 ప్రచార సభల్లో పాల్గొన్నారు. తన కొడంగల్ స్థానంలో గెలవడమే కాకుండా పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడమే లక్ష్యంగా ప్రచారం చేసి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు.

### యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డిఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, ఎంపిడిఓలు, కళాశాలల ప్రిన్సి పాల్స్‌తో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 17, 18 ఏళ్ళు నిండిన యువతకు అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 ఏళ్ళు నిండిన వారితో పాటు 2024 జనవరి నాటికి 18 ఏళ్ళు నిండబోయే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంబంధిత పోలింగు బూత్ లు, బిఎల్‌ఓలు తదితర సమాచారాన్ని ఆయా కళాశాలలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రానున్న మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటరు నమోదు పట్ల ఆయా కళాశాలల్లో నిర్వహించే తరగతుల్లో అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటరు నమోదు కార్యక్రమం ఫిజికల్ గాను, ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఫిజికల్ గా నమోదుచేసుకోలేని వారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. కావున 18 ఏళ్ళు నిండిన యువతతో పాటు నిండబోయే యువతపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఓటరుగా నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపిడిఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో 305 రైళ్లు రద్దు



హైదరాబాద్/అమరావతి: మిచౌంగ్ తుపాను తీవ్ర ప్రభావంతో ముందు జాగ్రత్తగా పలు రైళ్లను రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా 305 రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఈ రైళ్ల రద్దు ఉంటుందని తెలిపారు. వాతావరణం అనుకూలిస్తే తిరిగి పునరుద్ధరించనున్నట్లు వెల్లడించారు.

డిసెంబర్ 4న 101 రైళ్లు, 5వ తేదీన 89 రైళ్లను, 6వ తేదీన 38 రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. వీటితో పాటు 11 రైళ్లను దారి మళ్లించినట్లు, మరో 11 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు తెలిపింది. మిచౌంగ్ లేదా మిగ్‌జాం తుపాను నేపథ్యంలో జీఎం అరుణ్ కుమార్ రైల్ నిలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ తదితర ఆరు డివిజన్ల డీఆర్‌ఎంలతో దృశ్యమాధ్యమ సమీక్ష జరిపారు.

ట్రాక్, రైల్వే కార్యకలాపాల భద్రతను నిర్ధారించడానికి సెక్షన్‌లోని రైల్వే ప్రభావితం చేసే ట్యాంక్‌ల స్థానాన్ని పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో ట్రాక్‌లపై మాన్‌సూన్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. తుపాన్ ప్రభావిత రోడ్డు అండర్ బ్రిడ్జిల స్థానాలను నిశితంగా పరిశీలిస్తున్నామని, అవసరమైతే మూసి వేయవచ్చని, నీటిని పంపింగ్ చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు జీఎంకు వివరించారు. ఏమైనా పునరుద్ధరణ చర్యలు తక్కువ సమయంలో చేపట్టేందుకు ఇసుక సంచులు, బ్యాలస్ట్ నిల్వ చేసి ఉంచినట్లు అధికారులు తెలిపారు.

**రద్దయిన రైళ్ల వివరాల జాబితా:** మద్రాస్ - ముంబై, తిరుపతి - మద్రాస్గూడూరు - రేణిగుంట, హౌరా - తిరుచినపల్, నెల్లూరు - సుల్లూరుపేట, మధురై - ఢిల్, ఎర్నాకులం - పాట్నా, విశాఖపట్టణం - తిరుపతి, సుల్లూరిపేట - నెల్లూరు, చెన్నై సెంట్రల్ - ముంబై, ఎల్.టి.టిచెన్నై సెంట్రల్ - బిట్రగుంట, చెన్నై సెంట్రల్ - తిరుపతి, తిరుచిరపల్లి - హౌరా, కోయంబత్తూర్ - బరౌని, గూడూరు - రేణిగుంట, తిరుపతి - పుల్లా తిరుపతి - పూర్ణ, తిరుపతి - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్.

**దారి మళ్లించిన రైళ్ల వివరాలు:** హౌరా - కన్యాకుమారి, ముంబై సీఎస్ఎంటీ - ఎంజీఆర్ చెన్నయ్ సెంట్రల్.

**పంచాంగం**

బుధవారం 06-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. నవమి రా. 12.44
నక్షత్రం : ఉత్తర తె. 05.09
వర్జ్యం : ఉ. 10.33 ల 12.12

### పీఎం కిసాన్ మొత్తం పెంపు అంశంపై కేంద్రం స్పందన

దేశంలోని రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏడాదికి రూ.6 వేలు ఇస్తున్న సంగతి తెలిసిందే. రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో ఈ సాయం విడుదల చేస్తున్నారు. అయితే, మొత్తాన్ని పెంచుతారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. దీనిపై కేంద్రం స్పందించింది.

ఈ మొత్తాన్ని పెంచే ఆలోచన లేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పష్టం చేశారు. ఈ మేరకు లోక్ సభలో లిఖిత పూర్వకంగా తెలియజేశారు. పీఎం కిసాన్ పథకం కింద అందిస్తున్న సాయం పెంపుపై ఎలాంటి ప్రతిపాదన లేదని తోమర్ స్పష్టం చేశారు.

దేశంలో 2018 నుంచి పీఎం కిసాన్ సాయం అందిస్తున్నారు. దేశవ్యాప్తంగా 11 కోట్ల మంది రైతులు పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

## క్యాంపు ఆఫీసు పేరుతో విశాఖకు రాజధాని ? అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్



ఏపీలో నాలుగేళ్ల క్రితం మూడు రాజధానుల్ని తెరపైకి తెచ్చిన వైసీపీ సర్కార్ దాన్ని అమల్లోకి తీసుకురావడంలో మాత్రం విఫలమవుతోంది. అప్పటికే రాజధానిగా ఉన్న అమరావతి రైతుల అభ్యంతరాలు, న్యాయపరమైన వివాదాల కారణంగా మూడు రాజధాను ప్రక్రియ ముందడుగు పడటం లేదు. ఈ నేపథ్యంలో విశాఖకు కనీసం సీఎం క్యాంపు కార్యాలయాలు అయినా తరలించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. హైకోర్టు గత తీర్పుకు విరుద్ధంగా ఇలా చేయకుండా అడ్డుకోవాలని రైతులు మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

అమరావతి నుంచి విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తర లింపు కోసం ప్రభుత్వం ఇప్ప టికే జీవో నంబర్ 2283 జారీ చేసింది. దీని ప్రకారం అమరా వతి నుంచి విశాఖకు వచ్చే కార్యాలయాలు, అధికారుల కోసం భవనాల కేటాయింపు చేసేలా ముగ్గురు సభ్యుల అధికారుల కమిటీ పలు సిఫార్సులు కూడా చేసింది. దీంతో రేపోమాపో అమరావతి నుంచి విశాఖకు సీఎం క్యాంపు కార్యాలయంతో పాటు మిగతా కార్యాలయాలు కూడా తరలి స్తారనే ప్రచారం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సమీక్షల పేరుతో సీఎం క్యాంపు కార్యాలయం, అధికారుల కార్యాలయాల్ని హైకోర్టు తీర్పుకు విరుద్ధంగా తరలిస్తున్నారంటూ అమరావతి రైతులు మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో విశాఖకు కార్యాలయాల తరలింపుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2283ని అడ్డుకోవాలని కోరారు. అసలు సచివాలయ మ్యాన్యువల్ లో కానీ, బిజినెస్ రూల్స్ లో కానీ సీఎం క్యాంపు కార్యాలయం అనే ప్రస్తావనే లేదని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తెచ్చారు.

అలాగే విశాఖలో అధికారుల కోసం విమ్స్ క్యాంపస్ కేటాయింపు కూడా మెడికల్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని రైతులు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో తెలిపారు. ఈ పిటిషన్లో అధికారుల కమిటీలో ఉన్న ముగ్గురు ఐఏఎస్ లతో పాటు డీజీపీ, సీఎస్, ఇతర అధికారులను కూడా ప్రతివాదులుగా చేర్చారు. అలాగే ఈ పిటిషన్లో రుషికొండపై నిర్మాణాల కోసం భారీ ఎత్తున ఖర్చు పెట్టడాన్ని కూడా రైతులు ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయం కోసం ఇంత భారీ ఎత్తున ప్రజాధనం ఖర్చు పెట్టడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

### నేటి జివిఎంసి సర్వసభ్య (సాధారణ) సమావేశం వాయిదా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నందు బుధవారం అనగా 06-12-2023 వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టిన జివిఎంసి సర్వసభ్య (సాధారణ) సమావేశాన్ని బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను కారణంగా వాయిదా వేయడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.

మిచౌంగ్ తుఫాను కారణంగా ఉత్పన్నమైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా, నగరంలో గల ప్రజలకు అందిస్తున్న సేవలలో, సహాయక చర్యలలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు, జివిఎంసి యంత్రాంగం నిమగ్నమైయున్నందున, డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్ లీడర్‌ల అభ్యర్థన మేరకు మరియు జీవీఎంసీ కమిషనర్ వారి సిఫారసు మేరకు, జివిఎంసి సర్వసభ్య(సాధారణ) సమావేశాన్ని వాయిదా వేస్తూ, తదుపరి సమావేశం నిర్వహించు తేదీని త్వరలో తెలియజేస్తామని మేయర్ ప్రకటన ద్వారా తెలిపారు.

### నైరెడ్ వార్షిక నివేదిక విడుదల



**విజయనగరం:** రాజాంకు చెందిన నైరెడ్ (నాగావళి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ ఎంటర్‌ప్రెన్యువర్‌షిప్ డెవలప్‌మెంట్) 2022-23 వార్షిక కార్యక్రమాల నివేదికను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. శిక్షణా కార్యక్రమాలను వేగవంతం చేసి, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ పి.బాలాజీ, ఎల్‌డిఎం ఎ.శ్రీనివాస రావు, నాబార్డు డిడిఎం టి.నాగార్జున, నైరెడ్ డైరెక్టర్ ఎం.రాజేష్, యుబిఐ డిప్యూటీ రీజనల్ హెడ్ టి.మాధురి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....
మరికొంతమందికి అవకాశం కల్పించండి.

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

అన్నిగ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

బుధవారం 06-12-2023

## దేవాలయానికి ఏ వస్తువులను దానంగా ఇవ్వాలి?

దేవాలయానికి ఏ వస్తువు ఇస్తే ఎలాంటి పుణ్యం కలుగుతుందో సూటిగా వివరించి చెబుతుంది విష్ణు ధర్మోత్తర పురాణం తృతీయ ఖండం మూడు వందల నలభై ఒకటో అధ్యాయం.

దేవాలయం అనేది ఒక పుణ్య వ్యవస్థ. దాని నిర్మాణ నిర్వహణలకు అందరూ సహకరిస్తేనే ఆ వ్యవస్థ చక్కగా కొనసాగుతూ ఉంటుంది. దర్శనానికి వెళ్ళిన వారికి శాంతిని ప్రసాదించేదిగానూ ఉంటుంది. అందుకే ఎవరికి చేతనైనంతలో వారు దేవాలయాలకు సహాయ సహకారాలను అందిస్తూ అవసరమైన వాటిని దానం చేయాలంటున్నాయి పురాణాలు.

ఆలయ గోడలకు సున్నం కొట్టించడం, ఆలయ ప్రాంగణాన్ని చక్కగా ఊడ్చి ముగ్గులు పెట్టి అందంగా తీర్చిదిద్దటం లాంటి శ్రమదానాలకు శ్రీమహావిష్ణులోక ప్రాప్తి లాంటి పుణ్యఫలాలను చెప్పాయి పురాణాలు. అలాగే ఆలయానికి శంఖాన్ని దానం చేస్తే విష్ణులోక ప్రాప్తి కలుగుతుంది. ఆ తరువాత మానవ జన్మ ఎత్తాల్సి వచ్చినా కీర్తిమంతుడే అవుతాడు. గంటను దానం చేస్తే మహా గొప్ప కీర్తిని పొందుతాడు. గజ్జలను, మువ్వలను ఇచ్చినవాడు సౌభాగ్యాన్ని పొందుతాడు.

చల్లదనం కోసం ఆలయ ప్రాంగణంలో పందిళ్ళు నిర్మిస్తే కీర్తి పొందటానికి, ధర్మబుద్ధి కలగటానికి కారణమవుతుంది. పైన ఎగిరే పతాకాలను ఇచ్చినవాడు సకల పాపాల నుంచి విముక్తుడై వాయు లోకాన్ని పొందుతాడు. ఆ పతాకాలు ఆలయానికి ఎంత శోభను కూర్చుతుంటే అంత యశస్సును దాత పొందుతాడు. చాందినీలు ఏర్పాటు చేసిన వాడు గొప్ప సుఖాలకు పాత్రుడవుతాడు. ఆలయంలో వేదికను నిర్మించి ఇచ్చినవాడు పృథ్వీపతి అవుతాడు.

మనోహరమైన కుంభాన్ని ఇచ్చినవాడు వరుణ లోకాన్ని, నాలుగు కలశాలను దానం ఇచ్చినవాడు నాలుగు సముద్రాల పర్యంతం ఉన్న భూమి మీద, అంతసుఖాన్ని అనుభవిస్తాడు. కమండలువును ఆలయానికిస్తే గోదాన ఫలితం దక్కుతుంది. వట్టివేళ్ళతో తయారు చేసిన చాపల లాంటివి ఇస్తే సర్వపాపాలు నశిస్తాయి. ఆలయానికి సమకూరిన గోవులను మేపటానికి గోపాలకుడిని ఇచ్చినా పాపవిముక్తే ఫలితం. చామరాలను దానం చేస్తే గొప్ప ధనప్రాప్తి కలుగుతుంది.

దేవుడికి ఆసనాన్ని సమకూరిస్తే సర్వత్రా ఉత్తమ స్థానం లభిస్తుంది. పాదపీఠ ప్రదానం ఉత్తమగతికి సోపానం. ధ్వజ సమర్పణం లోకంలో గొప్పకీర్తిని పొందటానికి వీలు కల్పిస్తుంది. దేవుడికి ముఖ లేపనాలను అంటే ముఖానికి అలంకిరంచే గంధ ద్రవ్యాలను ఇచ్చినవాడు ఉత్తమరూప సంపత్తిని పొందుతాడు. దర్పణం (అద్దం) దానం చేసినా మంచిరూపం లభిస్తుంది.

దేవుడి పరిచర్యల కోసం చిన్న చిన్న పాత్రలను ఇస్తే సర్వకామ సమృద్ధమైన యజ్ఞం చేసినంత ఫలం దక్కుతుంది. ధ్యానం, సశ్యాలు, బీజాలు, బంగారం, వెండి, ఇతర లోహాలు ఇచ్చినవాడు అనంతరం పుణ్య ఫలితాన్ని పొందుతాడు. వెండి మంచి రూపానికి, బంగారం సర్వకోరికలు సిద్ధించటానికి దానం చేస్తుంటారు. పాడి ఆవును ఇస్తే గోలోకప్రాప్తి, బండిని లాగే ఎద్దునిస్తే అంతకు పదింతలు పుణ్యఫలం లభిస్తాయి. మేకలు, గొర్రెలు, బర్రెలు, దున్నలు, ఒంటెలు, కంచర గాడిదలు లాంటివి ప్రదానం చేస్తే మామూలు ద్రవ్య దాన ఫలం కన్నా వేయింతల ఫలం లభిస్తుంది.

వన్యమృగాలు, పక్షులదానం అగ్నిష్టోమయాగ ఫలితాన్ని ఇస్తుంది. పచ్చని పతాకాలతో కూడిన గరుడ ధ్వజాన్నిస్తే ఇంద్రలోకప్రాప్తి కలుగుతాయి. నీలపతాకాలతో కూడిన తాలధ్వజం సమర్పిస్తే ఉత్తమలోకాలు ప్రాప్తిస్తాయి. ఆలయానికి మహాద్వార తోరణాలను ఇచ్చినవాడికి ఉత్తమలోకాల వాకిళ్ళు తెరచి సిద్ధంగా ఉంటాయి. శయన, ఆసనదాతకు వైకుంఠంలో శాశ్వత స్థితి ఫలం, ఉత్తరీయాన్ని సమర్పిస్తే సర్వకామ ఫలప్రాప్తి, దేవాలయంలో శిల్పాలు, చిత్రాలు లాంటివి కావలసిన పదార్థాలను వాద్య పరికరాలను ప్రదానం చేసినవాడు దేవసేనలో స్థానాన్ని పొందుతాడని విష్ణు ధర్మోత్తర పురాణం పేర్కొంటోంది.

దేవుడిని ఆశ్రయించి ఉండేవాడికి ఏ కొద్దిపాటి ఇచ్చినా దైవానుగ్రహపాప్తికి కారణమవుతుంది. ఈ వరుసలోనే ధాన్యాలు, సశ్యాలు, రసాలు, శాకాలు, ఇచ్చిన వారికి పుణ్యంతో పాటు శోకరహితస్థితి కలుగుతుంది. వంట పాత్రలను ప్రదానం చేసినా పుణ్యఫలమే. పుష్పవృక్ష, తోటల ప్రదానం గ్రామాధిపత్యానికి, జలాశయ నిర్మాణం, లాంటివన్నీ భగవత్కృపను పొందటానికి కారణాలవుతాయని విష్ణుధర్మోత్తర పురాణం పేర్కొంటోంది.

# తుఫాన్ ఎదుర్కొనేందుకు అందరికీ అవగాహన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తుఫాన్ సమయంలో ఏర్పడే ఇబ్బందులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తుఫాను ముందస్తు జాగ్రత్తలపై జిల్లాలోని తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. జిల్లాలో చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాతబడిన, పటిష్టంగా లేని గృహాలను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు పంపించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని శిబిరాలకు తరలించాలన్నారు. శిబిరాలలో తాగునీరు, ఆహారం, అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు అధికారులు జిల్లా యంత్రాంగానికి విపత్కర పరిస్థితుల్లో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, సిపిఓ జి.రామారావు, అన్ని మండలాల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధే ప్రధాని నరేంద్ర మోడి ఏకైక లక్ష్యం



పాడేరు, (విశాఖ సమాచారమ్): దేశ అభివృద్ధే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం కుటుంబ పాలనకు స్వస్తి తెలంగాణలో మూడు రాష్ట్రాల ఎన్నికల్లో విజయం ఇది నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనకు ప్రజలు పట్టం కట్టారని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు,ఆయన మంగళవారం పాడేరులో మొదకొండమ్మ ఆడిటోరియంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అధ్యక్షత జిల్లా మైనారిటీ మోర్చా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతం గల పార్టీ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నుండి కార్యకర్తలు అందరూ దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం పాటు పడతారని, అన్ని మతాలు ను అన్ని వర్గాలకు బీజేపీ సముచితమైన స్థానం ఇస్తుందని అందుకే క్రిస్టియన్, ముస్లింలు అధికంగా ఉన్న రాష్ట్రాలలో కుడా బీజేపీ విజయ దుందుభి మోగించింది అని అన్నారు మూడు రాష్ట్రాల్లో నేడు ప్రజలు బీజేపీ నరేంద్రమోదీ కి మరోసారి ప్రధాని గా మరొక్కమారు ఢిల్లీ పీఠంపై కూర్చో పెట్టనున్నారు అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో మరింత పార్టీ బలోపేతం రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజరావు, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు పాపిడి రాజు, బీజేపీ నాయకులు హేమ నాయక్ రాష్ట్ర యువ మోర్చా నాయకులు గోపాల పాత్రుడు, మైనారిటీ మోర్చా జిల్లా సైమాన్, రమణ, కమలాకర్, అనకాపల్లి నాయకులు తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్రమంతా మిగ్‌జాం

## యలమంచిలిలో డ్రైనేజీ జామ్



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లు మురికి నీటి కాలువలుగా మారుతున్నాయి. పట్టణంలోని పలు వార్డులలో సిమెంటు రోడ్లు ఉన్న వీధుల్లో చాలావరకు సరైన డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితి ఉంది. ఫలితంగా మిగ్ జామ్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురికి నీరు, వర్షం నీరు సిమెంటు రోడ్లపైనే నిలబడడంతో దుర్వాసన వెదజల్లి,దోమలు అధికంగా వ్యాప్తి చెందాయి. దీంతో పాటుగా రోడ్డు మురుగుతో పాటూ బురద మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. పట్టణ మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థలేక మురికి నీరంతా సిమెంటు రోడ్డుపైనే నిలబడుతున్నదని అటు పాలకులకు ఇటు అధికారులకు తెలిసినప్పటికీ ఏ మాత్రం ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంటు రోడ్లపై మురికినీరు నిలబడడం వలన దానిపై నడిచే సందర్భంలో జారి కిందపడి గాయాల పాలవుతున్నారు.అలాగే రైల్వే స్టేషన్ రోడ్డులో నుంచి పెదపల్లికి వెళ్లే రోడ్డు వద్ద ఎత్తు పల్లాలు ఉండడం,అక్కడి డ్రైనేజీ సిల్టుతో నిండిపోయి ఉండటంతో నీరు కదలక నిలిచిపోవడంతో వాహన దారులు,పాదచారులు అటుగా వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అటు ప్రధాన రహదారి, కాలనీలలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని అధికారులకు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కాపులంతా సమన్వయంతో ముందుకు సాగాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాపులు, తూర్పు కాపులు, మున్నూరు కాపులు, తెలగ, బలిజ ఇలా అంతా కూడా సమన్వయంతో ముందుకు సాగాలని ఒకరికొకరు పరస్పర సహాయ సహకారాలు అందించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ముడసర్లోవలో విశాఖ కాపు యూత్ నిర్వహించిన కార్తీక వన సమారాధన మహోత్సవానికి. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ కరణం దర్మశ్రీ, మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, డాక్టర్ పివి.సుధాకర్, జివిఎంసి యూనియన్ నాయకులు ఎం.ఆనంద రావు. విశాఖ జిల్లా కాపు నేతలు తోట రాజీవ్, బి.ఎన్.మూర్తి, డాక్టర్ గేదెల శీను బాబు, డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ నాయకులు చిరంజీవి, గుంటూరు నరసింహమూర్తి, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. వీరందరికీ విశాఖ కాపు యూత్ అసోసియేషన్ నుంచి అధ్యక్షులు మద్దింశెట్టి సురేష్. కార్యదర్శి ఎర్రంశెట్టి సురేష్, కోశాధికారి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ వి .హరీష్, లింగం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రెటరీ గుర్రం కనకరాజు, బ్రహ్మంనాయుడు, సంతోష్, జ్యోతుల చిన్ని, నిమ్మకాయలు బాబీ, పి.నాగేశ్వరరావు, మహేష్, చందన్, దొరబాబు, నాగరాజు, శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యలమంచిలిలో 68.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణ, మండల వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాను కారణంగా మంగళవారం 68.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ఎమ్మార్వో ఎస్.రాణి అమ్మాజీ తెలియజేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు విద్యా సంస్థలకి సెలవులు ప్రకటించారు.

మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో మిగ్‌జాం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గంటిమి రాములమ్మ అనే వృద్ధ మహిళ ఇల్లు ముందు భాగం కూలి ఆమె తలకు గాయమైందన్న సమాచారంతో మండల తాశీల్దార్ రాణి అమ్మాజీ హుటాహుటిన అక్కడికి చేరుకుని గంటిమి రాములమ్మను తక్షణమే వైద్యం కోసం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏటికొప్పాక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి, గ్రామంలో శిథిలావస్థ గృహాలలో ఉన్న వాళ్ళని పునరావస కేంద్రానికి తరలిస్తున్నట్టు ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రతీ గ్రామంలో పంచాయతీ సిబ్బందితో పాటుగా వి ఆర్ ఓ లు మానిటరింగ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు ఉన్నారు.

## తుఫాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు

పంటలకు తీవ్రనష్టం . జలమయమైన రోడ్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న . వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టిసి కాంప్లెక్స్ చోడవరం రోడ్డు రైల్వే అండర్ బ్రిడ్జి, గవరపాలెం పరమేశ్వరి పార్కు సెంటర్, ఆవకొండ భూములు జలమయమయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికి వస్తుందన్న తరుణంలో తుఫాన్ ప్రభావంతో ముసురు పట్టడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలతో పాటు ఈదురుగాలులు వీస్తుండడంతో కోతకు సిద్ధంగా ఉన్న వరిచేనే నేల పడిపోయిందని రైతులు కలవరపడుతున్నారు. వాగులు, గెడ్డలు ఉప్పొంగడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కోసిన వరిచేను పనలు పలుచోట్ల పొలాల్లోనే తడిసిపోతుండగా, కళ్లాలకు చేరిన ధాన్యం సైతం కొనుగోళ్లు లేకపోవడంతో వాటిని నిల్వ ఉంచడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వరిచేను కుప్పలు, ధాన్యం రాశులు, బస్తాలను టార్పాలిన్లు కప్పి తడవకుండా చేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఉదయం తుఫాన్ దాటినప్పటికీ, తీరం దీని ప్రభావంతో ఈదురు గాలులు, భారీ వర్షాలు మరో 48గంటల పాటు కొనసాగే అవకాశం ఉందని, దీని ప్రభావం అనకాపల్లి జిల్లాపై కూడా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరికలతో రైతులు కలవరపడుతున్నారు. మిచౌంగ్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు రోడ్డుపైకి వెళ్లే పరిస్థితి కనబడలేదు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించగా, అధికారయంత్రాంగం తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తూ ఉంది. పోలీస్ యంత్రాంగం కూడా తుఫాను సహాయ చర్యల విషయంలో సిబ్బందిని అప్రమత్తం చేసింది.

## 7న ఢిల్లీకి వెళ్తున్న చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏపీలో ఓట్ల అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన సీఈసీకి చెందిన బృందం ఏపీకి రానుంది. ఈ నేపథ్యంలో వారు రాష్ట్రానికి రాకముందే సీఈసీని కలిసి ఓట్ల అక్రమాలపై ఫిర్యాదు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. చంద్రబాబుతో పాటు పార్టీ కీలక నేతలు కూడా ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎంపీలు ఢిల్లీలోనే ఉన్నారు. వీరందరితో కలిసి చంద్రబాబు సీఈసీని కలవనున్నారు.

## తుఫాన్లు.. పేర్లు.. వాటి వెనుక ఉన్న ఇంట్రస్టింగ్ స్టోరీలు తెలుసా?



ప్రకృతిలో తుఫాన్లు సహజం. సముద్ర ఉత్పరివర్తనాల కారణంగా చోటు చేసుకునే ఆటు పోట్ల నుంచి తుఫాన్లు ఉద్భవిస్తాయి. అయితే, ఇటీవల కాలంలో తుఫాన్లకు పేర్లు పెడుతున్నారు. ఈ సంప్రదాయం గత 15 ఏళ్ల నుంచే కొనసాగుతోంది. ఇంతకు ముందు ఇలాంటి సంప్రదాయాలు లేవనే చెప్పాలి. ప్రస్తుతం మిచౌంగ్ తుఫాను ఏపీ సహా పొరుగు దేశాలను కూడా అతలాకుతలం చేస్తోంది. చెన్నై నగరం తుడిచి పెట్టుకుపోయింది.

గతంలో తిత్లీ, హుద్‌హుద్ వంటి తుఫాన్లు కూడా వచ్చాయి. హుద్‌హుద్ తుఫాను ధాటికి విశాఖ మొత్తం నామరూపాలు లేకుండా పోయిన విషయం తెలిసిందే. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. దీంతో విశాఖను వాయు వేగ మనోవేగాలతో తిరిగి డెవలప్ చేశారు. ఇక, తిత్లీ తుఫాను పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం 8 రాష్ట్రాలు తీర ప్రాంతంలో ఉన్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు తుఫానుల బెడద సర్వసాధారణంగా మారింది.

వీటిలో ఏపీ, గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, గోవా, మహారాష్ట్ర, ఒడిశా వంటి కీలక రాష్ట్రాలు ఉన్నాయి. అయితే తుఫాన్లకు పేరు పెట్టడం అనేది ఒకింత ఆశ్చర్యం వేస్తుంది. అయితే వీటికి పేర్లు ఎలా వచ్చాయంటే ఆయా ప్రాంతాల్లో ప్రభావం చూపించే దేశాలు వాటి తీవ్రతను బట్టి పేర్లు పెడుతుంటాయి. తిత్లీ తుఫాను సాధారణ పరిణామంలోనే ఉంటుంది, కాబట్టి ఆ పేరు వచ్చింది. తిత్లీ అంటే ఒకింత సాధారణం మరింత ప్రమాదకరం అని అర్థం.

ఇక, హుద్‌హుద్ తుఫానుకు భారత్ పేరు పెట్టింది. ఇది బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాను కావడంతో భారతే ఈ పేరును సూచించింది. ప్రస్తుతం వచ్చిన మిచౌంగ్ తుఫానుకు బంగ్లాదేశ్ పేరు పెట్టింది. మిచౌంగ్ అనేది బంగ్లా పేరు. ఇది స్థితిస్థాపకతలో వేగం, ఉత్పరి వర్తనాన్ని సూచిస్తుంది. ఏదేమైనా సముద్ర తీర ప్రాంత దేశాలు ఆయా తుఫాన్ల ప్రభావాన్ని అంచనా వేసి హెచ్చిరికల కోసం ఈ పేర్లు పెడుతుండడం గమనార్హం.

## కోడూరులో 2023 వికసిత్ భారత సంకల్పయాత్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జన జాతీయ గౌరవ దినోత్సవం 2023- వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం కోడూరు గ్రామంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎన్నో పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాయని అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ప్రజలందరూ కూడా ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయా శాఖల అధికారులు ప్రజలతో మమేకమై వివరాలను వివరించాలని చెప్పారు. కేంద్ర అబ్జర్వర్ డాక్టర్ అనురాధ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో శంకరం గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్, వార్డు మెంబర్లు, జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, డిఎంహెచ్వో, ఎంపీడీవో, ఈఓపిఆర్డి, డాక్టర్లు, ఏపీవో, ఎసిడిపిఓ, వ్యవసాయ అధికారులు, అన్ని శాఖలు మండల అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# ఎంతకాలం కాఫీ రైతులు మోసపోవాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** కాఫీ రైతులు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గెమ్మెలి చినబాబు గిరిజన సంఘం కార్యాలయంలో కాఫీ రైతుల సమావేశం లో మాట్లాడుతూ ఏజెన్సీలో. సుమారు 80% మంది ఆదివాసి గిరిజనులు పోడు వ్యవసాయం చేయకుండా కాఫీ మిర్యాలు అంతర్ పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమైన పంటగా సాగు చేస్తున్నారు. ఆర్థిక పరిపుష్టి కోసం రాత్రీపగలు కష్టపడి పని చేస్తున్నారు.

కాఫీ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు విడుదల చేయకుండా కాఫీ రైతులకు తీవ్రంగా మోసం చేస్తున్నారు.

గిరిజనుల అభివృద్ధి కోసం మాట్లాడే ఇంటిగ్రేటెడ్ సమగ్ర అభివృద్ధి సంస్థ అధికారులు కనీసం రైతులకు రావలసిన ప్రోత్సహక నిధులు రైతులకు చేరదీయడంలో పూర్తిగా విఫలమయ్యారు.

ఆదివాసి గిరిజనులకు ఆర్థికంగా తోడ్పడే విషయంలో తీవ్రంగా జాప్యం జరుగుతుంది. 2019 నుండి కాఫీ రైతులకు ( కలుపు తియుట, ఫైర్ లైన్,, గోతులు తవడంతో, మొక్కలు నాటడం, వంటి పనులకు రావలసిన కాఫీ ప్రోత్సాహక నిధులు రైతులకు ఈ రోజు వరకు అందలేదు. కొత్తగా కాఫీ తోటలు అభివృద్ధి కోసం ఐటిడిఏ కేటాయించినా సొమ్ము ఏమైందో సమగ్రా విచారణ చేసి కాఫీ రైతులకు చెల్లించాలి.

ఇతర రాష్ట్రాల్లో విదేశాలలో ఆర్గానిక్ ఏజెన్సీ కాఫీకి గిరాకీ ఉన్నప్పుడు రైతుకి ఎందుకు గిట్టుబాటు ధర ప్రకటించడం లేదు, ప్రభుత్వ ప్రోత్సాహం లేక మధ్య దళారుల వలన నిజమైన ఆర్గానిక్ కాఫీని గిట్టుబాటు ధర రాకపోవడానికి కారణం అవుతుంది.

ప్రభుత్వమే కాఫీ కిలో - 500/- మిరియాలు 1000/- రూపాయలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.

# మిఛౌంగ్ తుఫానుకు భారీగా నిధులు విడుదల

బంగాళాఖాతంలో ఏర్పడిన మిఛౌంగ్ తుఫాన్ మహోగ్రంగా మారింది. అతి పెను తుఫాన్‌గా ఆవిర్భవించింది. ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. నెల్లూరు-మచిలీపట్నం మధ్య ఈ తుఫాన్ తీరాన్ని దాటనుంది. ఆ సమయంలో 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయంటూ భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాయలసీమ మొదలుకుని ఉత్తరాంధ్ర వరకూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది.

నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య రాయచోటి, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. శనివారం మొదలైన వర్షాలు ఇప్పటికీ కంటిన్యూ అవుతున్నాయి. తెరిపి ఇవ్వట్లేదు. ఆయా జిల్లాల్లోని చెరువులు పొంగిపొర్లుతున్నాయి. తిరుపతి చెరువు మరోసారి నిండిపోయింది.

తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఆర్డీఓలు, ఏపీ ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ సంస్థ అధికారులు ఇందులో పాల్గొన్నారు. జిల్లాల్లో స్థితిగతుల గురించి సీఎస్ ఆరా తీశారు.



ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని జవహర్ రెడ్డి ప్రస్తావించారు. ప్రాణనష్టాన్ని నివారించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అత్యధికంగా వర్షాలు కురుస్తు న్నాయని వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ అసాధారణంగా వర్షపాతం నమోదు అవుతోందని చెప్పారు.

తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను పంపించినట్లు జవహర్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం వరకు వర్షాలు కురుస్తాయిని భారత వాతావరణ కేంద్రం నుంచి సమాచారం అందిందని వివరించారు. తుఫాన్ తరువాత పరిస్థితుల కోసం తక్షణ చర్యల కోసం 22 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశామని అన్నారు.

ఇప్పికే లక్ష టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, మరో నాలుగు లక్షల టన్నుల ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకున్నామని జవహర్ రెడ్డి చెప్పారు. 11,000 మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారని, వారందరికీ ఆహారం, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో కలిగే నష్టాన్ని వెంటనే అంచనా వేసి కేంద్రానికి పంపిస్తామని అన్నారు.

# తుఫాన్ ముంపు ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం అనకాపల్లి మండలం తుమ్మపాల ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా ముంపుకు గురైన వరి పంటలను సిపిఎం బృందం పర్యటించి పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ ఆరు కాలం కష్టించి పండిరచిన పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ రూపంలో వర్షాలు రావడంతో వరి పంటలు నేలకొరిగాయని, కొన్ని ప్రాంతాల్లో కుప్పలు తడిసి ముద్దాయన్నారు.

జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి, ఈదురు గాలులకు వరి పంటతో ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ధాన్యం వర్షపునీటిలో తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పండిరచిన పంట చేతికి వచ్చిన సమయంలో దెబ్బతింటుంటే ఏమీ చేయలేని పరిస్థితులలో రైతులు కొట్టుమిట్టా డుతున్నారు. ఈ తుఫాన్ కారణంగా రైతులు, కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్ని ప్రాంతాల్లో కరువుతో అల్లాడుతున్నారు. కొద్దో గొప్పో పండిన పంట చేతికి వచ్చిన దశలో వర్షం పడుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, నాయకులు సిహెచ్. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలకే జనం జేజేలు

దేశవ్యాప్తంగా రాజకీయ పరిణామాలను తీసుకుంటే అధికార పార్టీల విషయంలో ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారనే వాదన వినిపిస్తోంది. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఈ ఏడాది మేలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే తరహా ఫలితమే కనిపించింది. ఈ ఏడాది మొత్తంగా ఏడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. వీటిలో ఐదు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు వచ్చాయి. ఒక్క గుజరాత్, మధ్యప్రదేశ్ లలో మాత్రమే అధికార పార్టీ మళ్లీ పుంజుకుంది.

తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో ప్రతిపక్షాలకే ప్రజలు అధికార పీఠాన్ని అప్పగించారు. ప్రజల సమస్యల విషయంలో ప్రభుత్వాల ఉదాశీన విధానాలు కావొచ్చు అప్పుల కుప్పలుగా రాష్ట్రాలను తయారు చేస్తున్నారన్న ఆగ్రహం కావొచ్చు. ఉపాధి, ఉద్యోగాల కల్పన సహా.. పారిశ్రామిక విధానాల్లో చోటు చేసుకుంటున్న లోపభూయిష్ట విధానాలు కావొచ్చు. ఏదేమైనా.. అధికార పార్టీలకు.. ప్రజలు బాగానే సమాధానం చెప్పారు.

మొత్తంగా చూస్తే.. ఈ పరిణామం... ఇలానే కొనసాగితే.. వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్రాల ఎన్నికల్లో కూడా ప్రభావం చూపిస్తుందని పరిశీలకులు చెబుతున్నారు. వచ్చే ఏడాది సార్వత్రిక సమరంతో పాటు ఏపీ తో పాటు అరుణాచల్ ప్రదేశ్, ఒడిసా, సిక్కిం, హరియాణ, మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలోనూ తొలి నాలుగు మాసాల్లో అంటే. ఏప్రిల్‌లో ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో ఎన్నికలు జరగున్నాయి.

ఈశాన్య రాష్ట్రాలను పక్కన పెడితే.. ప్రధానంగా ఏపీపైనా, ఒడిశా పైనే ఎక్కువగా ఫోకస్ ఉంది. ఏపీలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో వచ్చిన రిజల్ట్ బూస్ట్ ఇచ్చిందనే వాదన వినిపిస్తోంది. ఎన్ని పథకాలు పెట్టినా ఎన్ని ఉచితాలు ఇచ్చినా చివరకు ప్రతిపక్షాలవైపే ప్రజలు మొగ్గు చూపారు. ముఖ్యంగా తెలంగాణ, మిజోరంలలో అనేక పార్టీలు ఉన్నప్పటికీ ప్రజలు ప్రతిపక్షానికే జై కొట్టడాన్ని బట్టి ఏపీలోనూ అదే జరుగుతుందనే లెక్కలు ప్రతిపక్షం వేసుకుంటోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## స్కిల్ కుంభకోణం కేసులో కీలక పరిణామం



విజయవాడ: టీడీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని కొల్లగొట్టిన 'స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ13 నిందితుడు చంద్రకాంత్ షాని ఏసీబీ కోర్టు ముందు సీఐడీ అధికారులు హాజరుపర్చారు. అప్రూవర్‌గా మారుతున్నట్లు కోర్టు ఎదుట చంద్రకాంత్ షా తెలిపారు. తదుపరి విచారణను ఏసీబీ కోర్టు జనవరి5కి వాయిదా వేసింది. చంద్రకాంత్ షా స్టేట్‌మెంట్‌ని జనవరి 5న ఏసీబీ కోర్టు రికార్డు చేయనుంది.

షెల్ కంపెనీలు, బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా చంద్రబాబు ముఠా అడ్డగోలుగా నిధులను అక్రమంగా తరలించారన్నది స్పష్టమైన సంగతి తెలిసిందే. ఈ బాగోతంలో కీలక పాత్రధారిగా ఉన్న ఏసీఐ కంపెనీ ఎండీ చంద్రకాంత్ షా అప్రూవర్‌గా మారారు.

స్కిల్ స్కాం కేసులో నిందితుడు (ఏ-13)గా ఉన్న ఆయన తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ స్కాంలో బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నిధులను ఎలా కొల్లగొట్టిందీ వివరిస్తూ ఆయన గతంలోనే గుంటూరులోని న్యాయస్థానంలో 2022, జులై 23న 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం ఇచ్చారు.

ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారి స్కిల్ స్కాంలో సూత్రధారులు, పాత్రధారులు, తెరవెనుక కుట్రను వెల్లడించేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. అందుకోసం తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించి తనను ఈ కేసులో సాక్షిగా పరిగణించాలని కోరుతూ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో గత నెలలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో చంద్రకాంత్ షాను సీఐడీ గతంలో అరెస్టుచేయగా ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

# పాకిస్థాన్‌లో ఖలిస్తానీ ఉగ్రవాది లఖ్‌బీర్ సింగ్ హతం



భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తి, ఖలిస్తానీ ఉగ్రవాది లఖ్‌బీర్ సింగ్ పాకిస్థాన్‌లో మరణించాడు. ఇంటర్నేషనల్ సిక్కు యూత్ ఫెడరేషన్ అధిపతి, ఖలిస్తానీ ఉగ్రవాది జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే మేనల్లుడు లఖ్‌బీర్ సింగ్ గుండె పోటుతో మృతి చెందాడు. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ వెల్లడించారు.

కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనకు ఈ సమాచారం అందిందని జస్ బీర్ సింగ్ తెలిపాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు తెలిపారు. లఖ్ బీర్ సింగ్ ను ఉగ్రవాదిగా గుర్తించడంతో అతను పాకిస్థాన్‌కు పారిపోయాడు.ఇటీవల పంజాబ్‌లోని మోగా జిల్లాలో నియమించిన ఉగ్రవాదికి చెందిన భూమిని జప్తు చేయాలని మొహాలీలోని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA) ప్రత్యేక కోర్టు ఆదేశించింది.

ఈ భూమి మోగా జిల్లాలోని బఘపురాణ తహసీల్‌లోని స్మల్‌సర్ సమీపంలోని కోతే గురుపురా గ్రామంలో ఉంది. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టంలోని సెక్షన్ 33(5) ప్రకారం భూమిని జప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. దీని ప్రకారం తీవ్రమైన నేరాలలో ప్రమేయం ఉన్న ప్రకటిత నేరస్థుడి చర, స్థిరాస్తిని జప్తు చేయవచ్చు. పేలుడు పదార్థాల చట్టం, UAPA, NDPS చట్టం, IPC కింద అక్టోబర్ 1, 2021న NIA నమోదు చేసింది.

టిఫిన్ బాంబు పేలుడుకు సంబంధించిన కేసులో జలాలాబాద్ పోలీస్ స్టేషన్‌లో పేలుడు పదార్థాల చట్టం కింద సెప్టెంబర్ 16, 2021న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సెప్టెంబర్ 15, 2021 రాత్రి 7.57 గంటలకు ఫజిల్కా జిల్లాలోని జలాలాబాద్ వద్ద పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో పేలుడు సంభవించింది. US స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం ISYF ఒక క్రియాశీల ఉగ్రవాద సంస్థగా ఉంది.

# పార్లమెంట్లో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులపై ప్రశ్నించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో ఏడు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులను ప్రారంభించిందా వాటి స్థితి తాత్కాలిక పూర్తితో సహ కేంద్రం అందించే ఆర్థిక సహాయం వివరాలు తెలపాలని పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ డాక్టర్ సత్యవతి అడిగారు.

ఆంధ్రప్రదేశ్లో ఈ ప్రాజెక్టు పరిస్థితి ఏమిటి అని,ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటన్నారు.

దీనికి ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల రాష్ట్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సొంతంగా ఎలాంటి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయదన్నారు. అయినప్పటికీ, ఇది తన పథకాల ద్వారా అటువంటి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ఉన్న మొత్తం 15 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు 2021లో సహాయం కోసం ఆమోదించబడ్డాయన్నారు. వీటిలో, ఆంధ్రాలో ఉన్న 7 ప్రాజెక్టల వివరణాత్మక స్థితిని వివరించారు ఈ ప్రాజెక్టల కోసం మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఆర్థిక సహాయంలో ఎటువంటి ఓవర్‌రన్ లేదు. సంబంధిత స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం, అటు వంటి ప్రాజెక్టలను ఆమోద పత్రం జారీ చేసిన 20 నెలల్లోపు పూర్తి చేయాలన్నారు. అయితే, కోవిడ్ సంబంధిత పరిమితులతో సహా వివిధ కారణాల వల్ల ఈ ప్రాజెక్టలలో కొన్నింటిని పూర్తి చేయడంలో జాప్యం జరిగిందన్నారు.

## శివాలయాలు సందర్శించిన నూకాంబిక ఆలయ చైర్మన్ మురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసం 3 వ సోమవారం సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ తన సహచర ధర్మకర్తలతో పాటు పలు శివాలయాలను సందర్శించి మహా శివుణ్ణి దర్శించుకున్నారు. ముందుగా జగన్నాథస్వామి దేవాలయ మండపంలో కొణతాల కారుబాబు నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని పార్వతి పరమేశ్వరులకు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం తరపున పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, పళ్ళు, పూలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం కోటవీధిలో ఉన్న శ్రీ భోగలింగేశ్వర స్వామి వారిని, వేల్పుల వీధిలో ఉన్న కాశీ విశ్వనాథుణ్ణి, సుంకర మెట్ట వద్ద ఉన్న శ్రీ సూర్యనారాయణ మూర్తి సమేత సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌లు ఆళ్ళ నాగేశ్వరావు, కె.ఎం. నాయుడు, ధర్మకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి, పూజలు జరిపించి, ప్రసాదం అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి జాజుల రమేష్, కొణతాల మురళీకృష్ణ, బాలకనక దుర్గ దంపతులు, కుమారుడు మోహన్ పృథ్వి రాజా శ్రీ సిద్ధిలింగేశ్వర ఆలయం సందర్శించి స్వామి వారికి పూజలు చేసి, దీపాలంకరణ ప్రారంభించారు. అనంతరం ఆలయ చైర్మన్ నుదురుపాటి తాతాజీ ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ "కార్తీక మాసం సందర్భంగా అనకాపల్లిలో ఉన్న శివాలయాలు అన్నీ భక్తులతో, అలంకరణలతో, దైవ కార్యక్రమాలతో కళకళలాడుతున్నాయని, పవిత్రమైన కార్తీక సోమవారం నాడు పరమశివుని, అమ్మవారులని దర్శనం చేసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో దేవస్థానాల ధర్మకర్తలు కొండూరి రవీంద్రనాథ్, పాము అనురాధ సన్నిబాబు, మళ్ళవరపు ఈశ్వర్రావు, కాండ్రేగుల రాము, వాసుపల్లి తాతయ్యలు, కొణతాల త్రినాథ్, పెంటకోట అప్పలనాయుడు, మారిశెట్టి శ్రీనివాసరావు, కొమ్మన శంకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ గుండా రమేష్ గుప్తా, మేడిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిఛోంగ్ తుఫాను పై అప్రమత్తంగా ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మిఛోంగ్ తుఫాను దూసుకు వస్తున్నందున జిల్లాలో తాసిల్దారులు ఎంపీడీవోలు ఇతర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. సోమవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ అధికారులందరూ తప్పనిసరిగా ప్రధాన కార్య స్థావరంలో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని ఎప్పుడు ఏ సంఘటన జరిగినా వెంటనే తనకు తెలియజేయాలని చెప్పారు. ముఖ్యంగా మనుషులు, పశువులు మరణించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పక్కా ఇల్లు కాని చోట పరిస్థితిని పరిశీలించి వారిని తుఫాను శిబిరాలకు తరలించాలన్నారు. రెండు మూడు రోజులలో డెలివరీ అయ్యే గర్భిణులను ముందుగానే ఆసుపత్రికి చేరవేయాలన్నారు. మండలాల్లో ఉన్న అధికార యంత్రాంగంతో పాటు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లను కూడా అప్రమత్తం చేయాలన్నారు. వృద్ధులు చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో అవసరమైన ట్రాక్టర్ జెసిబి పవర్ రంపాలు, తాళ్లు, ఇతర పరికరాలు ముందుగానే సిద్ధం చేసు కోవాలన్నారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన అర గంటలోగా సహాయం అందాలన్నారు. శిబిరాలలో నిత్యవసరాలు మంచినీరు ఉంచాలన్నారు. విద్యుత్తు స్తంభాలు, చెట్లు మొదలైన వాటిపై నిఘా ఉంచాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలకు సందర్శకులు వెళ్లకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టం ఎక్కువగా జరగకుండా రైతులకు తగిన సలహాలు ఇవ్వాలన్నారు. తుఫాను ముగిసిన తర్వాత, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు మొదలైనవి ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, సిపిఓ జి.రామారావు, జిల్లాలోని మండలాల నుండి తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా వుండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, బాధితులను మానవతా దృక్పథంతో అన్నిరకాలుగా ఆదుకోవాలని, నా పర్యటనలో ఎ ఒక్కరు సహాయం అందలేదు అని తెలపరాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, ఎస్.పి.లను ఆదేశించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఎస్.పి.లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీచేసారు.

ఎక్కడ ఒక వ్యక్తి గాని, పశువు గాని చనిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తుఫాన్ కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలన్నారు.

గ్రామాల్లో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి వసతి, భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలిస్, రెవెన్యు, ఇరిగేషన్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల నుండి ఇళ్ళకు వెళ్ళే సమయంలో కుటుంబానికి 2500/- అందించాలి అన్నారు. ఇంటికి వెళ్ళగానే ఇబ్బందులు లేకుండా నిత్యావసర వస్తువుల కొనుగోలు వంటి వాటికి ఉపయోగపడతాయన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)

**ఇరువది నాలుగవ రోజు పారాయణము**

**సప్తదశాధ్యాయము**

ఇక ఇక్కడ యుద్ధరంగంలో అతిలోకమైన శివశౌర్యానికి చిన్నబుచ్చుకొన్న జలంధరుడు పునః ఈశ్వరుణ్ణి సమ్మోహింప చేయదలచి మాయా గౌరిని సృష్టించాడు. ఒక రథంపై కట్టివేయబడి నిశుంభాది నిశాచరుల చేత వధింపబడుతూ వున్న ఆ మాయా గౌరిని చూసాడు శివుడు. చూసీ చూడగానే ఉద్విగ్న మానసుడైన ఉగ్రుడు యుద్ధాన్నీ, తన పరాక్రమాన్నీ, కర్తవ్యాన్నీ విస్మరించి ఉదాసీనుడై వుండిపోయాడు. అదే అదనుగా జలంధరుడు ఆ పుంఖశాటైకాలైన మూడు బాణాలను శివుని శిరసుపైనా, వక్షస్థలంపైనా, ఉదరమందునా ప్రయోగించాడు. అయినా ఈ జంగమయ్యలో చలనం లేదు. అటువంటి సమయంలో అదంతా రాక్షసమాయగా బ్రహ్మ దేవునిచే బోధించబడిన వాడై, కోలుకొనిన ఆ పరమేశ్వరుడు జ్వాలామాలాతి భీషణమైన రౌద్రరూపాన్ని ధరించాడు. ఆ స్వరూపాన్ని చూసేందుకు సహితం శక్తిచాలక అనేక మంది రాక్షసులు పారిపోసాగారు. అలా పారిపోతున్న వారిలో వున్న అగ్రనాయకులైన శుభ, నిశుంభులను చూచిన రుద్రుడు పారిపోతున్న వాళ్లంతా పార్వతి చేతిలో మరణించెదరు గాక' అని శపించాడు. అది గమనించిన జలంధరుడు బాణవర్షంతో అంధకారాన్ని కల్పించాడు. శివుడు తన తపోబలంతో ఆ చీకట్లను చీల్చివేశాడు. ఉడికిపోయిన జలంధరుడు పరిఘాయుధంతో పరుగు పరుగున వచ్చి ఈశ్వరుని వాహనమైన ఎద్దును భయంకరంగా గొట్టాడు. ఆ దెబ్బకు నంది యుద్ధ రంగం నుండి పరుగు తీయసాగింది. దానిని మళ్లించడం సాంబశివునికి కూడా సాధ్యం కాలేదు. ఎక్కడ లేని కోపం వచ్చింది రుద్రుడికి. వెనువెంటనే సుదర్శన చక్రాన్ని ప్రయోగించాడు. భూమ్యాకాశాలను దహింప చేసి వేయ గలిగినంతటి వేగవంతమైన ఆ చక్రం చూపరులను భయ భ్రాంతులను చేస్తూ వెళ్లి జలంధరుడి తలనరికి నేలపై పడవేసింది. అతని మొండెంలోంచి వెలువడ్డ తేజస్సు, ఈశ్వరునిలో లీనమై పోయింది. బ్రహ్మాది దేవతలందరూ సంతోషాతిరేకులూ, అవనత శిరస్కులూ అయి ఆ చంద్రశేఖరునకు ప్రణమిల్లారు. స్తుతించారు. కృతజ్ఞతలు చెప్పుకున్నారు. అనంతరం 'బృందామోహితుడై అడవులలోబడి అల్లాడిపోతున్న విష్ణువును స్వస్థుని చేసే ఉపాయాన్ని కూడా అనుగ్రహించమని కోరగా అందుకుగాను పరాశక్తిని వేడుకోమని చెప్పి జయజయధ్వానాల నడుమ సకలగణ సమేతుడై గృహోన్ముఖుడయ్యాడు. శివాజ్ఞ ప్రకారం దేవతలు మహామాయని ప్రార్థించసాగారు.

దేవతాకృత మహిమాయా ప్రార్థనం

**శ్లో॥ య దుదృవాస్సత్వ రజస్తమో గుణాః**
**సృష్టి స్థితి ధ్వంస విదాన కారిణః**
**య దిచ్ఛయా విశ్వమిదం భవా భవౌ**



**తనోతి మూల ప్రకృతి నతాస్స్మృతామ్ ॥ 1**

**శ్లో॥ యాహి త్రయోవింశతి ఖేద శాబ్దితా**
**య ద్రూపకర్మాటి జగు ప్ర యోపివై**
**జగత్యశేషే సమధిష్ఠితా పరా**
**వేదాస్తు మూల ప్రకృతిం నతాస్స్మృతామ్ ॥ 2**

**శ్లో॥ యద్భక్తియుక్తాః పురుషాస్తు నిత్యం**
**దారిద్ర్య భీ మోహ పరాభ వాదీన్**
**నప్రాప్నువంత్యేవ హి భక్తవత్సలాం**
**సదైవ మూల ప్రకృతిం నతాస్స్మృతామ్ ॥ 3**

1. సృష్టిస్థితి లయలకు కారణమైన సత్త్వ రజస్తమో గుణాలు మూడు దేని నుంచి పుట్టినవో, దేవి యొక్క ఇచ్ఛ వలన లోకంలో జనన - మరణాలు సంభవిస్తున్నాయో అటు వంటి మూల ప్రకృతి (మహామాయ)కి నమస్కరిస్తున్నాయి.

2. ఏదైతే ఇరవై మూడు భేదములతో చెప్పబడి సమస్త లోకములను అధిష్ఠించినదో వేదములలో సైతము దేని యొక్క రూపకర్మములు కీర్తింపబడు తున్నాయో అట్టి మూల ప్రకృతికి నమస్కరిస్తున్నాను.

3. దేనియందు భక్తుడైన వాడు దరిద్రభయ, మోహ, పరాభవాలను పొందడో, ఏదయితే, తన భక్తుల యందు ఎడతెగని ప్రేమ కలదో ఆ మూల ప్రకృతికి నమస్కరిస్తున్నాను.

**నారదోవాచ: స్తవమే త త్రిసంధ్యాం యః పఠే దేకాగ్రమానసః**
**దారిద్ర్యమోహ దుఃఖాని న కదాచిత్ స్పృశంతి తమ్ ॥**

నారదుడు చెబుతున్నాడు: దేవతలచే గావించబడిన ఈ మూలప్రకృతి (మహామాయా) స్తనాన్ని ఎవరైతే ఏకాగ్రచిత్తంతో త్రిసంధ్యలూ పఠిస్తారో వాళ్లేనాడూ కూడా దారిద్ర్యాన్ని గాని, భయాన్ని గాని, మోహాన్నిగాని, దుఃఖాన్ని గాని, అవమానాన్ని గాని పొందరు. ఇక ప్రస్తుతంలోకి వద్దాము.

ఆ విధంగా దేవతలు ప్రార్థన చేయగానే ఆకాశంలో జ్వాలాయుతమైన అద్భుత తేజస్సొకటి పొడచూపి ఓ దేవతలారా! త్రిగుణాలరీత్యా నేను త్రిమూర్తులనూ ధరించి వున్నాను. రజోగుణం వలన లక్ష్మిగాను, తమోగుణం వలన - సరస్వతిగానూ, సత్వగుణం వలన పార్వతిగానూ విలసిల్లుతున్నది నేనే కావున, మీ వాంఛాపరిపూర్తికై ఆ లక్ష్మి -పార్వతీ - సరస్వతులను ఆశ్రయింపు'డని ఆదేశించి అంతర్థానమై పోయింది. దేవతలు రమా, ఉమా, సరస్వతుల చెంతకు వెళ్లి తమ మనోగతాన్ని వెల్లడించారు. భక్తవత్సలలైన ఆ తల్లులు ముగ్గురూ వారికి కొన్ని బీజాలనిచ్చి - 'విష్ణువు ఎక్కడయితే మోహావృతుడై వున్నాడో అక్కడీ బీజాల్ని చల్లండి' అని చెప్పారు. దేవతలా బీజాలను తెచ్చి శ్రీహరి మోహితుడై పడి వున్న బృందా చితా ప్రాంతమంతటా చిలకించారు.

ఓ పృథు భూపతీ! పాతివ్రత్య మహిమా సుశోభితమైన ఈ గాథను - ఏకాగ్రచిత్తంతో చదివినా, స్త్రీలుగాని, పురుషులుగానీ, ఇహంలో సంతానసంపదనూ - పరంలో స్వర్గసంపదనూ పొందుతున్నారు అన్నాడు నారదుడు.

**సప్తదశోధ్యాయ స్సమాప్తః (పదునేడవ అధ్యాయము సమాప్తము)**

**అష్టదశాధ్యాయము**

**పునః నారదుడు ప్రవచిస్తున్నాడు:** ఓ పృథు మహారాజా! పూర్వోక్త విధంగా బృందాచితాస్థలిలో దేవతలచే చల్లబడిన బీజాల వల్ల త్రిగుణ శోభితాలైన ఉసిరి, మాలతి, తులసి అనే మూడు రకాల వృక్షాలు ఆవిర్భవించాయి. వీటిలో సరస్వతి వలన ఉసిరిక, లక్ష్మి వలన మాలతి, గౌరి వలన తులసి ఏర్పడ్డాయి. అంతవరకూ బృందా మోహముతో మందుడై వున్న విష్ణువు తన చుట్టూ చెట్లయి మొలచిన లక్ష్మీ, సరస్వతీ, పార్వతీ మహిమల వలన, కోలుకున్నవాడై అనురాగపూరిత హృదయంతో ఆ వృక్షాలను తిలకించసాగాడు. కాని, వాటిలో లక్ష్మీదత్తబీజాలు ఈర్ష్యాగుణాన్వితాలయి వుండటం వలన ఆ బీజోత్పన్నమైన 'మాలతి' బర్బరీ నామధేయమై, విష్ణువునకు ఎడమయ్యింది. కేవల అనురాగ పూరితాలయిన ఉసిరి, తులసి - మాత్రమే పీతాంబరునకు ప్రియాంకరాలయ్యాయి. తద్వారా విష్ణువు మోహ విముక్తుడై, ధాత్రీ తులసీ సమేతుడయి సర్వదేవతా నమస్కారాలనూ అందుకుంటూ వైకుంఠానికి తరలి వెళ్లాడు. అందువల్లనే కార్తీక వ్రతంలోని విష్ణుపూజలో ముందుగా తులసిని పూజించినట్లయితే పుండరీకాక్షుడు ఎనలేని సంతోషాన్ని పొందుతాడు. అంతే కాదు -

**తులసీ మహిమ**

ఎవరింటిలో తులసీవనం వుంటుందో ఆ ఇల్లు సర్వతీర్థస్వరూపమై వర్ధిల్లుతుంది. యమదూతలు అక్కడకు రాలేరు. సర్వపాప సంహారకమైన ఈ తులసీవనాన్ని ఎవరు ప్రతిష్ఠిస్తారో, వారికి యమధర్మరాజును దర్శించే పని వుండదు. అనగా, నరకానికి వెళ్లారనీ పుణ్యాత్ములై స్వర్గాన్నే పొందుతారనీ భావము. గంగాస్నానం, నర్మదా దర్శనం, తులసీ సేవనం, ఈ మూడూ సమాన ఫలదాయకాలేనని చెప్పబడుతూంది. తులసిని ప్రతిష్ఠించినా, తడిపినా, తాకినా, పెంచినా, మానసిక శారీరకపాపాలేగాక, మాటలవలని పాపాలూ కూడా మటుమాయమై పోతాయి.

తులసి గుత్తులతో శివ, కేశవులను అర్చించినవాడు ఖచ్చితంగా మోక్షాన్ని పొందుతాడనడంలో ఎటు వంటి సందేహమూ లేదు. పుష్కరాది తీర్థాలు గంగాది నదులు, విష్వాది దేవతలు తులసి దళాలతో నివసిస్తూంటారు. ఎన్ని పాపాలు చేసినవాడైనాసరే ఎవడైతే శరీరానికి తులసి మట్టిని పూసుకుని మరణిస్తున్నాడో, అటు వంటి వానిని చూసేందుకు యముడు కూడా భయపడతాడు. అటు వంటి వాడు విష్ణు సాయుజ్యాన్ని పొందుతున్నాడనడం సత్యం, సత్యం. ముమ్మాటికీ సత్యం. తులసి చెట్టు యొక్క గంధాన్ని ధరించేవాడికి పాపాలు కొంచెం కూడా అంటవు. తులసీవనపు నీడలో పితృశ్రాద్ధ చేసినట్లయితే, అది పితరులకు అక్షయ పదాన్నిస్తుంది. అదే విధంగా -

**ధాత్రీ (ఉసిరి) మహిమ**

ఉసిరిచెట్టు నీడను పిండప్రదానం చేసిన వారి పితరులు నరకం నుంచి విముక్తులవుతారు. ఎవడైతే తన శిరస్సుపైనా, ముఖమందునా, దేహమందునా, చేతులందునా ఉసిరిపండును ధరిస్తున్నాడో వాడు సాక్షాత్ విష్ణుస్వరూపుడని తెలుసుకోవాలి. ఎవడి శరీరంపై ఉసిరిక ఫలమూ, తులసీ, ద్వారకోద్భవమైన మృత్తికా వుంటాయో నిస్సందేహంగా వాడు జీవన్ముక్తుడేనని తెలుసుకో. ఉసిరిపండ్లనీ, తులసీదళాన్ని కలిపిన జలాలతో స్నానమాడిన వాడికి తత్క్షణమే గంగా స్నానఫలం లభిస్తుంది. ఉసిరిపత్రితోగాని, ఫలాలతో గాని దేవతాపూజ చేసిన వాడికి ముత్యాలతోనూ, మాణిక్యాలతోనూ, బంగారంతోనూ ఆరాధించిన ఫలం ప్రాప్తిస్తుంది. సూర్యుడు తులాగతుడైన కార్తీకమాసంలో చేయబడే యజ్ఞయాగాదులు, తీర్థసేవనలు విశేష ఫలితాలనిస్తాయి. సమస్త దేవతలూ, మునులూ కూడా ఈ కార్తీకమాసంలో ఉసిరిక చెట్టుని ఆశ్రయించుకుని వుంటారు.

ఏ నెలలోనైనా సరే - ఎవడైతే ద్వాదశినాడు తులసిదళాలను, కార్తీకం ముప్పది రోజులలోనూ ఉసిరికపత్రిని కోస్తున్నాడ వాడు నింద్యాలైన నరకాలనే పొందుతున్నాడు. కార్తీకమాసంలో ఎవడైతే ఉసిరిచెట్టు నీడన భోజనం చేస్తాడో, వాడి యొక్క ఒక సంవత్సరపు దోషం తొలగిపోతుంది. ఉసిరినీడన విష్ణుపూజ చేసినట్లయితే - అన్ని విష్ణు క్షేత్రాలలోని శ్రీహరిని ఆరాధించిన పుణ్యం కలుగుతుంది. శ్రీహరి లీలలనీ, మహిమలనీ చెప్పడానికి ఏ ఒక్కరికీ కూడా ఎలాగైతే సాధ్యం కాదో, అదే ప్రకారం ఈ తులసీ ధాత్రీ వృక్షాల మహిమల్ని చెప్పడం కూడా చతుర్ముఖుడైన బ్రహ్మకుగాని, సహస్రముఖుడయిన శేషునికి గాని సాధ్యం కాదు. ఈ ధాత్రీ తులసీ జననగాథ ఎవరు వింటున్నారో. వినిపిస్తున్నారో వాళ్లు తమ పాపాలను పోగొట్టుకున్నవారై తమ పూర్వులను కూడి శ్రేష్ఠమైన విమానంలో స్వర్గానని పొందుతున్నారు.

**పదునేడవ, పదునెనిమిదవ**
**అధ్యాయములు**
**ఇరువది నాలుగవ (బహుళ నవమి) నాటి**
**పారాయణం సమాప్తం**

# డయాబెటీస్, భుజం నొప్పికి సంబంధం ఏంటి?



భుజం గట్టిగా మారడం.. భుజాలు ఎముకలు, లిగమెంట్స్, లిగమెంట్స్ బంధన కణజాల గుళికలతో చుట్టబడి ఉంటాయి. భుజం కీలు చుట్టూ క్యాప్సుల్స్ చిక్కగా, బిగుతుగా ఉన్నప్పుడు అది కదలికలకి ఇబ్బందిగా మారుతుంది. ఈ పరిస్థితి సాధారణంగా మూడు స్టేజెస్‌లో ఉంటుంది. భుజం నొప్పి వస్తే ఏ పనీ చేసుకోలేరు. ఇబ్బందిగా అనిపిస్తుంది. చేతిని కదపలేరు.

ఇది ఆరు నుంచి తొమ్మిది నెలల మధ్య ఉంటుంది. ఈ స్టేజ్‌లో మీ భుజాన్ని కదల్చడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది. దీంతో మీరు చలన పరిధిని కోల్పోయినట్లుగా ఉంటారు.

**గట్టిగా మారడం** : ఇది నాలుగు నుండి పన్నెండు నెలల వరకు ఉంటుంది. ఈ సమయంలో నొప్పి మరింత ఎక్కువగా ఉంటుంది. కానీ, గట్టిగా మారే కొద్ది భుజాన్ని అస్సలు కదల్చలేరు.

**థావింగ్ స్టేజ్** : ఈ స్టేజ్‌లో మీరు కాస్తా చేతిని కదల్చుతారు. లక్షణాలు ప్రారంభమైన ఆరు నెలల నుండి చాలా సంవత్సరాల వరకూ పనులను తిరిగి చేసుకోవచ్చని గమనించొచ్చు. ప్రతి వ్యక్తికి గట్టిపడిన భుజంతో ఇబ్బందిగా ఉంటుంది. అయితే ముందు జాగ్రత్త తీసుకోవడం వల్ల తీవ్రత తగ్గుతుంది.

డయాబెటీస్ ఉన్నవారికి భుజం గట్టిగా మారడం అనేది ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వయసు ఎక్కువ ఉన్నవారు, డయాబెటీస్ వచ్చి చాలా రోజులైనా ఈ సమస్య వస్తే జాగ్రత్తగా ఉండాలి. అనియంత్రిత రక్తంలో చక్కెర స్థాయిలు మీ బంధన కణజాలాన్ని తయారు చేసే కీ ప్రోటీన్ కొల్లాజెన్‌ని మారుస్తాయి. కాబట్టి, షుగర్ ఉన్నవారికి భుజం గట్టిగా అయ్యే సమస్య ఎక్కువగా వస్తుంది. షుగర్ కొల్లాజెన్‌తో కలిసినప్పుడు, అది జిగటగా మారుతుంది. కదలికలు లేకుండా చేస్తుంది. దీంతో మీ భుజం గట్టిపడుతుంది. ఈ సమయంలో మీరు పనిచేయాలనుకున్నప్పుడు నొప్పిగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అయితే భుజానం కదిలించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

**ఇతర సమస్యలు** : మీ భుజం చాలా కాలం పాటు కదలకుండా ఉంటే, భుజం గట్టిగా మారుతుంది. ఏదైనా గాయం అయినప్పుడు ఎలా ఉంటుందో, అలా వ్యాధి ఉంటుంది. మగవారి కంటే స్త్రీలకి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. 40, 60 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారికి ఇది ఎక్కువగా వస్తుంది.

**ఎలా పరీక్షిస్తారు** : భుజం గట్టిగా మారడం, లక్షణాల ద్వారే పరీక్షిస్తుంది. వైద్యులు మీ భుజాన్ని, దాని కదలికలని చూసి ఈ సమస్యని గుర్తిస్తారు.

దురదృష్టవశాత్తు, ఈ సమస్య రాదని చెప్పడానికి లేదు. రాకుండా ఉండాలంటే మీ బ్లడ్ షుగర్ వీలైనంత కంట్రోల్‌లో ఉంచుకోవాలి. దీంతో పాటు మీ భుజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎక్సర్‌సైజ్ చేయడం చాలా ముఖ్యం.

మీకు ఈ సమస్య రాక ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని మరిచిపోవద్దు.

**ట్రీట్‌మెంట్** : చాలామందికి ఫిజికల్ ట్రీట్‌మెంట్, నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్, వంట్ నాన్ ఆపరేటివ్ థెరపీలను ఎంచుకుంటారు.

కొందరు వ్యక్తులు కీళ్ళలో వచ్చే నొప్పిని తగ్గించేందుకు స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ తీసుకుంటారు. మీకు షుగర్ ఉంటే ముందుగా వైద్యులని కలిసి మాట్లాడడం చాలా మంచిది. ఎందుకంటే ఈ ట్రీట్‌మెంట్ ప్రభావవంతంగా ఉండాలి. లక్షణాలు తగ్గకపోతే ఓపెన్ క్యాప్సులర్ విడుదల, ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ వంటి విధానాలు తీసుకోవచ్చు.

భుజం గట్టిగా మారితే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం :

షుగర్ ఉన్నవారికి భుజాలు గట్టిగా మారితే ఈ సమస్యని తగ్గించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

సాధ్యమైనంతవరకూ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉండేలా చూసుకోండి.

రోజూ ఎక్సర్‌సైజ్ చేయండి.

నొప్పిని తగ్గించేందుకు డాక్టర్ సలహా మేరకు మందులు వాడొచ్చు.

ఫిజికల్ థెరపిస్ట్ సాయంతో భుజం బలంగా మారేందుకు కొన్ని స్ట్రెచెస్ చేయొచ్చు.

మీరు ఏం చేయలేకపోతే సర్జరీ కూడా ఎంచుకోవచ్చు.

భుజానికి హ్యాండ్ బ్యాగ్స్ వేయడం ఆపేయండి. మీ చేతికి కాస్తా రెస్ట్ ఇవ్వండి.

భుజం గట్టిపడడం అనేది ఇబ్బందిగా ఉంటుంది. ఇది మీ పనులు చేయకుండా చేస్తుంది. అయితే దీనికి మంచి ట్రీట్‌మెంట్‌తో సమస్య తగ్గిపోతుంది.

# అరటిపండ్లు తింటే గుండెకి మంచిదా



అరటి పండ్లు తినడం వల్ల తక్షణ శక్తి మనకి లభిస్తుంది. అదే విధంగా అరటి పండ్లు తినడం వల్ల కండరాలకు ఉపశమనం కూడా లభిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది కొనుగోలు చేసే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. చక్కటి పోషక పదార్థాలు అరటి పండ్ల ద్వారా మనం పొందొచ్చు. అరటి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం, మాంగనీసు, ఫైబర్, ప్రోటీన్స్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి.

**అరటి పండ్లతో బెనిఫిట్స్ :**

కొత్తగా చేసిన స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే, గుండె సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రోగులు పొటాషియం లెవల్స్ చెక్ చేయించుకోవాలి అని చెప్పారు డాక్టరు. అలాగే ఈ రీసెర్చ్‌లో భాగంగా రీసెర్చర్లు తక్కువ పొటాషియం ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయని గుర్తించారు. ఈ మధ్యకాలంలో ప్రతీ ఒక్కరు కూడా గుండె సమస్యలతో బాధ పడుతున్నారు. నిజానికి ఈ గుండె సమస్యలు బాగా ఎక్కువైపోయాయి. హృదయ సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉండాలంటే వీలైనంత వరకు ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.

సాధారణంగా హృదయ సంబంధిత సమస్యలు పొటాషియం లెవెల్స్ బట్టీ రావడం జరుగుతుంది. అయితే ఈ రీసెర్చ్‌లో ఎలుకలపై రీసెర్చ్ చేయగా పొటాషియం డైట్‌లో తక్కువగా ఉండటం వల్ల ఎరోటిక్ స్టిఫ్నెస్ లెవెల్స్ పెరిగాయని కనుగొన్నారు. తక్కువ పొటాషియం ఉండడం వల్ల arterial calcification మరియు aortic stiffness సమస్యలు కలుగుతాయని దీని ద్వారా తెలిసింది. డైట్‌లో పొటాషియం తగ్గితే అది ఎరోటిక్ స్టిఫ నెస్ పెంచేస్తుంది.

ఇక అరటి పండ్ల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలను కూడా మనం చూద్దాం. కేవలం ఇది మాత్రమే కాకుండా చాలా ప్రయోజనాలను అరటి పండు ద్వారా మనం పొందొచ్చు మరి వాటి కోసం కూడా మనం చూసేద్దాం.

**హార్ట్ ఎటాక్ రాకుండా** : కొత్త రీసెర్చ్ ప్రకారం చూస్తే.. అరటి పండ్లను రెగ్యులర్‌గా తింటే హార్ట్ స్ట్రోక్ మరియు హార్ట్ ఎటాక్ రాకుండా చేయొచ్చు. అరటి పండ్లు మరియు పొటాషియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల బ్లాకేజ్ వంటి సమస్యలు కలగవు. ఆర్టెరీస్ ఆరోగ్యంగా ఉంచడానికి ఇవి సహాయ పడతాయి. ఒక అరటిపండు 10 శాతం పొటాషియం అవసరాలను తీరుస్తుంది. స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే తక్కువ పొటాషియం ఉంటే 50 శాతం హార్ట్ స్ట్రోక్ రిస్కు పెరుగుతుంది.

ఎక్కువగా సాల్ట్‌ని ఉపయోగించడం వల్ల బిపి పెరుగుతుంది. అదే విధంగా హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి వాటికి కూడా ఇది కారణమవుతుంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల హార్ట్ ఎటాక్ మరియు స్ట్రోక్ వంటి సమస్యల రిస్క్ తగ్గుతుంది కాబట్టి మీరు రెగ్యులర్‌గా అరటి పండ్లను తీసుకోవడం మంచిది. అయితే పురుషులకంటే కూడా మహిళలు అరటి పండ్లు తీసుకోవడం వల్ల చక్కటి ప్రయోజనం పొందవచ్చు అని స్టడీ చెపుతోంది. ఏది ఏమైనా ఆరోగ్య నిపుణులు సాల్ట్‌ని తగ్గించమని చెబుతున్నారు. ఇక ఇది ఇలా ఉంటే అరటి పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది దీంతో యూరిన్ ద్వారా సోడియం బయటికి వస్తుంది.

**జీర్ణ సమస్యలు దూరం** : అరటి పండ్లను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది అరటి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది అలానే నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు అరటిపండ్లలో ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఒక మీడియం సైజు అరటి పండు తీసుకుంటే మనకి రోజులో కావాల్సినంత ఫైబర్ 10 శాతం అందుతుంది. ఎక్కువ ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ తగ్గుతుందని స్టడీ చెబుతోంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్సర్‌ని కూడా అరటి పండు తొలగిస్తుంది. అల్సర్‌తో బాధపడే వాళ్ళు అరటి పండ్లను తినొచ్చు పైగా అరటి పండ్లను తినడం వల్ల అల్సర్‌కి కారణమైన యాసిడ్ల ఉత్పత్తి అవ్వకుండా అడ్డుకుంటుంది అరటిపండు.

**డయాబెటిస్ రాకుండా** : అరటి పండ్లను తీసుకోవడం వల్ల డయాబెటిస్ రాకుండా కూడా ఉంటుంది ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక తీసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. అలాగే అధిక ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రాకుండా ఉండొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్ళు మాత్రం మోడరేషన్‌లో మాత్రమే అరటి పండ్లను తీసుకోవాలి గుర్తుంచుకోండి.

**బీపీ కంట్రోల్** : అరటి పండ్లు తినడం వల్ల వీటిని కూడా కంట్రోల్లో ఉంచుకోవచ్చు. చాలా మంది ఈ సమస్యతో బాధ పడుతున్నారు అటువంటి వాళ్ళు ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే తప్పకుండా అరటి పండ్లను తినాలి. పొటాషియం ఇందులో ఎక్కువగా ఉంటుంది కనుక మీకు సహాయం చేస్తుంది. పొటాషియం సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ సమస్యలను తగ్గిస్తుంది. తద్వారా బీపీ కంట్రోల్లో ఉంటుంది.

అదే విధంగా హై బీపీ సమస్యతో బాధ పడే వాళ్ళు ఉప్పుని తగ్గించడం మంచిది సాల్ట్ ఎక్కువ ఉండే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం వల్ల అద్భుతమైన లాభాలను మీరు పొందొచ్చు. బీపీ కూడా కంట్రోల్లో ఉంటుంది. ఒక మీడియం సైజు అరటి పండులో రోజుకి అవసరం అయ్యేంత పొటాషియమ్‌లో 10 శాతం మీకు అందుతుంది. కాబట్టి తప్పకుండా రెగ్యులర్‌గా ఒక అరటి పండును తీసుకోండి. అరటి పండ్లని మనం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెషర్ తగ్గుతుంది. కాన్సర్ మరియు హార్ట్ ఎటాక్ రిస్క్ కూడా తగ్గుతుంది. ఇక ఇది ఇలా ఉంటే పొటాషియం అధిక శాతంలో అరటి పండ్లలో ఉంటుంది. నిజానికి ఒక అరటి పండ్ల లో 455 మిల్లీ గ్రాముల పొటాషియం ఉంటుంది. మన గుండె ఆరోగ్యం పొటాషియంపై ఆధారపడి ఉంటుంది. పొటాషియం ఏం చేస్తుందంటే ఆర్టెరీస్ బాగా పని చేసేలా చేస్తుంది. అలానే న్యూరాన్స్, మజిల్స్‌కి పోషక పదార్థాలను పంపిస్తుంది. కిడ్నీలలో బ్లడ్ ఫిల్టరేషన్ అవ్వడానికి కూడా ఇది సహాయం చేస్తుంది.

**క్యాన్సర్ రిస్క్ దూరం** : క్యాన్సర్ రిస్క్ తగ్గడానికి కూడా అరటి పండు సహాయం చేస్తుంది అలానే రక్తహీనత సమస్యతో బాధ పడే వాళ్ళు అరటి పండు తీసుకుంటే ఈ రక్తహీనత సమస్య తగ్గుతుంది. అంతేకాకుండా, డిప్రెషన్ సమస్యతో బాధపడే వాళ్ళు అరటిపండ్లు తింటే డిప్రెషన్ నుండి బయటపడవచ్చు. అలాగే ఒత్తిడి కూడా ఉండదు. ఈ మధ్యకాలంలో చాలా మంది ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. నిజానికి ఆఫీస్‌లో పని వల్ల ఇంట్లో పనుల వల్ల ఎంతో ఒత్తిడికి చాలా మంది గురవుతున్నారు. అటువంటప్పుడు అరటి పండ్లు తింటే ఒత్తిడి నుండి బయట పడడానికి అవుతుంది. అరటి పండ్లను తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తిని కూడా పెంచుకోవచ్చు. కనుక జ్ఞాపక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు రెగ్యులర్‌గా అరటి పండ్లు తీసుకోవడం మంచిది అదే విధంగా అరటి పండ్లను తీసుకోవడం వల్ల మూడ్ రెగ్యులేట్ అవుతుంది.

**గర్భిణీలకు ఉపయోకరం** : అరటి పండ్లను తినడం వల్ల గర్భిణీలు కూడా ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అరటి పండ్లలో ఉండే విటమిన్ బీ6 గర్భిణీలకు ఎంతో ప్రయోజనం కల్పిస్తుంది. అలానే పీఎంఎస్ సమస్యను తొలగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అలానే అరటి పండ్లని ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఉపయోగిస్తారు. చాలా మంది ఫేస్ ప్యాక్ కింద కూడా వాడుతూ ఉంటారు. ఇలా కూడా అరటి పండు మనకి ఉపయోగ పడుతుంది.

అరటి పండ్ల వల్ల ఎంత ప్రయోజనమో తెలుసుకున్నారా? కాబట్టి రోజుకొక ఆపిల్ తినడం ఎంత ముఖ్యమో అరటి పండు తినడం కూడా అంతే ముఖ్యం. కాబట్టి తప్పని సరిగా అరటి పండుని ఏదో ఒక రూపంలో మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల సమస్యల నుంచి బయటపడొచ్చు. తద్వారా సమస్యలేమీ లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి వీలవుతుంది.

# వర్షాకాలంలో కాళ్లకు ఫంగస్ ఇన్‌ఫెక్షన్ ముప్పు - జాగ్రత్తలు



వర్షాకాలం వస్తే ఆరోగ్య పరంగానే కాకుండా చర్మ సంరక్షణకు కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కాళ్లలో, కాలి వేళ్లలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సమస్య వెంటాడుతుంటుంది.

వర్షాకాలంలో చర్మ సంరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణ చాలా అవసరం. ముఖ్యంగా కాళ్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే వర్షాకాలంలో కాళ్లకు ఫంగల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షం నీళ్ళు లేదా బురద నీళ్లలో మనకు తెలియకుండానే కాళ్లు ఎక్కువగా ఎక్స్‌పోజ్ అవుతాయి. ఫలితంగా కాళ్లలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సమస్య అధికమౌతుంది. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఇప్పుడు పరిశీలిద్దాం.

ఉప్పులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికం. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉప్పు ఉపయోగపడుతుంది. కాళ్లకు ఏ విధమైన ఇన్‌ఫెక్షన్ సోకకుండా కాపాడుకునేందుకు ఒక టబ్ నీళ్లలో కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. ఆ నీళ్లలో మీ కాళ్లు పెట్టుకుని దాదాపు 20 నిమిషాలుంచాలి. ఇలా చేయడం వల్ల కాళ్లకు ఫంగస్ లేదా ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉంటుంది. అదే సమయంలో మీ కాలి మడమలు కూడా పరిశుభ్రంగా ఉంటాయి.

ఇక మార్నింగ్ వాకింగ్ చేసేటప్పుడు కొంతమంది పచ్చిగడ్డిపై చెప్పుల్లేకుండా నడుస్తుంటారు. వర్షాకాలంలో ఇలా చేయ కూడదు. ఎందుకంటే వర్షాకాలంలో కాళ్లకు అచ్ఛాదన లేకుండా నడవటం వల్ల ఇన్‌ఫెక్షన్ ముప్పు ఉంటుంది. ఇక మరో ముఖ్యమైన విషయం గోర్లను ఎప్పుడూ కట్ చేస్తుండాలి. ఎందుకంటే వర్షాకాలంలో గోర్లు కాస్త బలహీనంగా ఉండి త్వరగా విరిగే అవకాశాలున్నాయి. లేదా ఇన్‌ఫెక్షన్, ఫంగస్ గోర్లలో చేరుకుని ఇబ్బందిగా మారవచ్చు. అందుకే గోర్లు ఎప్పుడూ కట్ చేస్తుంటే శుభ్రంగా ఉండేందుకు అవకాశముంటుంది.

వర్షాకాలంలో ఎప్పుడు వర్షం వస్తుందనేది ఎవరూ ఊహించలేరు. అందుకే ఎప్పుడూ కాళ్లను పూర్తిగా కవర్ చేయని చెప్పులు లేదా షూస్ వాడాలి. ఫలితంగా కాళ్లకు అవసరమైన స్వచ్ఛమైన గాలి తగులుతుంది.

# శరీర బరువును అదుపులో ఉంచే జీలకర్రతో నిమ్మకాయ, కరివేపాకు, ధనియా నీళ్ళు



ఆధునిక పోటీ ప్రపంచంలో ఎక్కడ చూసినా ప్రధానంగా కన్పించే సమస్య అధిక బరువు. బరువు తగ్గించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ జీలకర్రతో అద్భుతంగా బరువు తగ్గించవచ్చని చాలా తక్కువమందికి తెలుసు.

భారతీయుల ప్రతి కిచెన్‌లో తప్పకుండా ఉంటుంది జీలకర్. ఆహార పదార్థాల రుచి పెంచేందుకు జీలకర్ర వినియోగించడం అలవాటే. అయితే జీలకర్ర ఆరోగ్యానికి చాలా మంచిది కూడా. ఇందులో ఉండే మెగ్నీషియం, ఐరన్, కాల్షియం, విటమిన్లు, ఫైబర్, పొటాషియం ఆరోగ్యానికి చాలా మేలు చేకూరుస్తాయి. ఎన్నో రకాల అనారోగ్య సమస్యల్నించి ఉపశమనం కల్గిస్తాయి. జీలకర్ర తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది అధిక బరువు సమస్య. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వే వైద్య నిపుణులు.

**జీలకర్ర-కరివేపాకు నీళ్లు** : జీలకర్ర, కరివేపాకు నీళ్లతో బరువు సులభంగా తగ్గించుకోవచ్చు. దీనికోసం రాత్రి నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీళ్లలో ఒక స్పూన్ జీలకర్ర, కొన్ని కరివేపాకు ఆకులు వేసి ఉంచాలి. ఉదయం ఈ నీటిని కాచి తాగాలి. ఈ మిశ్రమాన్ని రోజూ క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరం మెటబోలిజం వృద్ధి చెందుతుంది. దాంతోపాటు బరువు గణనీయంగా తగ్గుతారు.

**జీలకర్ర-ధనియా నీళ్లు** : జీలకర్ర, ధనియాలు రెండింటితోనూ అధిక బరువు తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేందుకు ప్రతి రోజూ క్రమం తప్పకుండా ధనియా-జీలకర్ర నీళ్లను తాగాల్సి ఉంటుంది. రాత్రి కొద్దిగా జీలకర్ర, ధనియాలను నీళ్లలో వేసి ఉంచాలి. ఉదయం ఆ నీళ్లను పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీలకర్ర నిమ్మకాయ నీళ్లు** : నిమ్మకాయతో కూడా బరువు తగ్గించుకోవచ్చంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. దీనికోసం రాత్రి పూట రెండు స్పూన్ల జీలకర్రను గ్లాసు నీటిలో వేసి ఉంచాలి. ఉదయం ఈ నీటిని వడపోసి కొద్దిగా నిమ్మకాయ పిండుకుని తీసుకోవాలి. ఇలా ప్రతిరోజూ ఉదయం పరగడుపున తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. అధిక బరువు సమస్య నుంచి గట్టెక్కేందుకు జీలకర్రతో ఈ మూడు విధానాలు మంచి ఫలితాలనిస్తాయి.

# రోజూ ఉదయం ఈ నీళ్లు తాగితే యూరిక్ యాసిడ్ కరుగుతుంది



రక్తంలో యాసిడ్ పెరిగితే హైపర్‌యూరిసెమియా అంటారు. ఈ రోజుల్లో శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను సమర్థవంతంగా తొలగించ లేనప్పుడు మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా వరకు పెరుగుతాయి. యూరిక్ యాసిడ్ మన శరీరం సహజంగా విసర్జించే వ్యర్థ పదార్థాల్లో ఒకటి. మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. విసర్జన సరిగా జరగకపోతే యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక బరువు, డయాబెటిస్, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

**ఈ సమస్యలు వస్తాయి** : శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. సాధారణంగా పురుషులలలో పురుషులలో 3.4-7.0 mg వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 mg వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయులు పెరిగితే కొన్ని ఇంటి చిట్కాలతో తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**యాపిల్ సైడర్ వెనిగర్** : యాపిల్ సైడర్ వెనిగర్ సహజమైన క్లెన్సర్, డిటాక్సిఫైయర్‌లా పనిచేస్తుంది. ఇందులో ఉండే యూసిడ్‌కు, యూరిక్ యాసిడ్‌ను విచ్ఛిన్నం చేసే సామర్థ్యం ఉంది. ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో వేసి కరిగించాలి. ఈ నీరు రోజుకు 2 నుంచి 3 సార్లు తాగితే మంచిది. యూరిక్ యాసిడ్ నియంత్రణలోకి వచ్చే వరకు ఈ నీరు తాగుతూ ఉండండి.

**నిమ్మకాయ** : నిమ్మకాయ శరీరంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గించడానికి సహాయపడుతుందని ఓ అధ్యయనం వెల్లడించింది. నిమ్మకాయ తీసుకుంటే, శరీరంలో ఆల్కలీన్ ప్రభావం పెరుగుతుంది, దీని వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. నిమ్మకాయలో ఉండే విటమిన్ సీ యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలపాలి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీరు తాగండి. ఈ నీరు వారం రోజులు తాగితే తేడా మీకే తెలుస్తుంది.

**ఆలివ్ ఆయిల్** : NCBI నివేదిక ప్రకారం, ఆలివ్ ఆయిల్ యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ ఇ, విటమిన్ కె, ఐరన్, ఒమేగా 3, ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. వంటలో నెయ్యి, ఎడిబుల్ ఆయిల్‌కు బదులుగా ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే మంచిది.

**బేకింగ్ సోడా** : శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించడానికి బేకింగ్ సోడా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.దీంతో పాటు గౌట్ నొప్పిని తగ్గించడానికి బేకింగ్ సోడా సహాయపడుతుందని అంటున్నారు. బేకింగ్ సోడా ఆల్కలీన్ స్థాయిని నిర్వహిస్తుంది, దీని వల్ల యూరిక్ యాసిడ్ కరుగుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒకటి లేదా అర టీస్పూన్ బేకింగ్ సోడా వేసి కలపండి. ప్రతి రెండు నుంచి నాలుగు గంటలకు ఈ నీరు తాగండి. ఇలా చేస్తే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి.

## తుఫాను ఎదుర్కొనేందుకు ప్రజలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మిఛాంగ్ తుఫానుకు జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ అధికారులు సిబ్బంది మండలాల్లోని ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేయాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అన్నారు. తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రజలు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు

ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

మండల స్థాయిలో వివిధ శాఖల బృందాలతో కలసి మండలంలోని పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలు తరలించాలని,

రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగ్ యంత్రాలు, జెసిబిలు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు వివిధ శాఖల సమన్వయంతో బృందాలు సిద్ధం చేసుకోవాలన్నారు.

తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పలు మండలల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

కావున ప్రజలు కార్తిక మాసం సందర్భంగా సముద్రతీరం, వాగులు, నదులు వద్దకు స్నానాలకు వెళ్లినట్లయితే ప్రమాదాలు సంభవించవచ్చు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ఈ సమయంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు డయల్ 100, 112 (లేదా) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 93469 12724 కు పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని ఎస్పీ మురళీకృష్ణ ప్రజలకు సూచించారు.

## రైతులను ఆదుకోవాలి




పరవాడ, (విశాఖ సమాచారమ్): బంగాళాఖాతములో ఏర్పడిన వాయు గుండం "మిచేంగ్" తుఫాన్ కారణముగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆర్ ఆర్ నాయుడు పరవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో కాంగ్రెస్ కార్యకర్తలతొ అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి, అనంతరం మీడియాతొ ఈ విధముగా మాట్లాడినారు. చేతికి అంది వచ్చిన పంటపొలాలలో వర్షపు నీరు చేరి రైతులు బేంబేలు ఎత్తుతున్నారు, ఏపీ లో డ్రైనేజీ సరిగా లేక కాలువలు పొంగి రోడ్లమీదకు నీరుచేరి జనజీవనము స్తంభించి పోయినది, రవాణా సౌకర్యాంలు లేక ప్రజలు చలఇబ్బంది పడుచున్నారు, ముఖ్యముగా ఈ రాష్ట్ర పభుత్వము గత సవత్సరము ఇవ్వవలసిన రైతు సబ్సిడీ అన్నదాతలకు (కౌలు రైతులకు) అందక అప్పులు చేసి ఈ సంత్సరము పంటలు వేసి, మిచేంజ్ తుఫాన్ కారణముగా పంటలు చేతికి రాక రైతులు చాలా నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వము వెంటనే తుఫాను కారణముగా నష్టపోయిన, మత్య కారులకు, రైతులకు, చిరువ్యాపారులకు, తగిన నష్టపరిహారం చెల్లించి రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డీమాండ్ చేశారు.

## ఎమర్జింగ్ ట్రెండ్స్ కంప్యూటర్ సైన్స్ పుస్తకం ఆవిష్కరించిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వారు ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్ పైన పుస్తకం ప్రచురించారు. దానిని ఇన్స్టిట్యూట్ చైర్మన్, దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. తమ ఇన్స్టిట్యూట్ అధ్యాపకులు రీసెర్చ్ పైన ఉన్న అవగాహనకి అభినందనలు తెలియచేసారు. భవిషత్తులో ఇటు వంటి పుస్తకాలు మరియు రీసెర్చ్ పేపర్స్ని మరిన్ని ప్రచురించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠ రావు మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానం పైన అందరికి అవగాహనా అందరికి కలిగి ఉండాలి అని తెలిపారు. అది బయట ప్రపంచానికి తెలపటానికి పబ్లికేషన్స్ ఉపయోగ పడతాయి అని తెలిపారు. సి స్ ఇ విభాగ అధిపతి డాక్టర్ కె. సుజాత మాట్లాడుతూ ఈ పుస్తకంలో కంప్యూటర్ సైన్స్ లో ప్రస్తుతం వినియోగించే అల్గోరిథమ్స్ దాని అప్లికేషన్స్ పైన రీసెర్చ్ వర్క్స్ ని ప్రచురించారు అని తెలిపారు. పుస్తకంలో ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, బ్లాక్ చైన్, ఇమేజ్ ప్రాక్రస్సింగ్, మెషిన్ లెర్నింగ్ వంటి నూతన టాపిక్స్ మీద రీసెర్చ్ చేసి ఈ పుస్తకం ప్రచురించాము అని ఫాకల్టీ తెలియజేసారు. తమకి ప్రోత్సహించినకి చైర్మన్ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం కనీసం రెండు పుస్తకాలూ ప్రచురిస్తున్నామని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఇతర విభాగ అధిపతులు, ఎ. వెంకటేశ్వర రావు, కంప్యూటర్ సైన్స్ మ్యానేజ్మెంట్, కంప్యూటర్ డేటా సైన్స్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కె. పార్వతి, అకాడమిక్ కోఆర్డి నేటర్ కృష్ణ నాగ్, ఇతర విభాగ అధిపతులు మరియు ఫాకల్టీ పాల్గొన్నారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన. లక్ష్మణ మద్దతు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సొసైటీలో 12 సంవత్సరాల నుంచి ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాలలో 25వేల మంది ఉద్యోగాలును అప్పటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో మేము అధికారంలో వచ్చిన వెంటనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి 5సంవత్సరాలు అయిన ఆ హామీ అమలు లేదని అని తక్షణమే ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి కోన. లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు చేస్తున్న ధర్నాకు ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా సమితి తరుపున మద్దతు తెలిపారు. ఈసందర్భంగా కోన లక్ష్మణ మాట్లాడుతూ ఉద్యోగులు పెండింగ్లో ఉన్న 3నెలలు జీతాలు తక్షణమే చెల్లించాలని కోరారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసవేతనం అములు చేసి ఉద్యోగులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పిఆర్సి పెంచాలని, మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయుకులు వాయిబోయిన. శేఖర్, ఉద్యోగులు సంఘం గౌరవ అధ్యక్షులు పి వెంకట్రావు, పి.సతీష్, అధ్యక్షులు జి.సంతోష్ కుమార్ ఉపాధ్యక్షులు సిహెచ్. రామచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగేశ్వర రావు, సభ్యులు బి. అచ్యుత కృష్ణ, ఆర్. రమణ, పి.విజయ, అబ్దుల్ ఖాధర్, బి.భవాని, పి.సత్యబాబు, కే.డి. నాయుడు, ఏ.బ్రహ్మజీ రావు, డి.అప్పారావు, జి.తాతారావు, జి. నూకేశ్వర రావు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతోన్న సైబర్ క్రైమ్స్



టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ వాడకం పెరగడం దీనికి కారణమని చెబుతున్నారు. ఆన్ లైన్ బ్యాంకింగ్, మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లింపులు చేస్తున్నప్పుడు చాలా మంది సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు డేటా స్టీలింగ్తో ఆన్లైన్ ఆర్థిక నేరాలకు పాల్పడుతూ బాధితుల ఖాతాలను మోసగాళ్లు ఖాళీ చేస్తున్నారు.

మోసపోయే వారిలో చదువుకున్న వారు కూడా ఉన్నారు. పోలీసులు, సీబీఐ, బ్యాంకు ఉద్యోగుల పేర్లతో పోన్లుచేయడం, బాధితులను బెదిరించి డబ్బులు ఖాతాల్లోకి మళ్లించుకోవడం వంటి సైబర్ నేరాలు ఇటీవల భారీగా పెరిగాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఎక్కువగా మోసం చేస్తున్నారు. యూట్యూబ్ వీడియోలకు లైక్లు కొడితే డబ్బులు ఇస్తామని చెప్పి చాలా మందిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు.

నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (NCRB) 2022 నేరాలకు సంబంధించిన గణాంకాలను వెల్లడించింది. గతం కంటే క్రైం రేటు తగ్గినప్పటికీ సైబర్ క్రైం గణనీయంగా పెరిగిందని వివరించింది. ఇందులో 65 శాతం ఆన్ లైన్ మోసాలకు సంబంధించినవేనని పేర్కొంది. సైబర్ క్రైం బాధితుల్లో అన్ని వర్గాలు ఉన్నవారు ఉన్నప్పటికీ ఎక్కువగా మహిళలే ఉన్నారని వివరించింది. బాధితుల్లో 25 శాతం మహిళలే వివరించింది.

వైట్ కాలర్ నేరాలుగా చెప్పుకునే సైబర్ ఆర్థిక నేరాలు దేశవ్యాప్తంగా 11.1 శాతం పెరిగాయని వివరించింది. 2022లో 1 లక్షా 93 వేల కేసులు నమోదయ్యాయి.

## పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గంలో మిఛాంగ్ తుఫాన్ కారణంగా నక్కపల్లి మండలం దొడ్డిగల్లు ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో నేల మట్టమైన వరి పొలాలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, పాల సంఘం అధ్యక్షులు కర్రి బాబూరావు, పాల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీపాదుల గోవిందరావు, పొలిశెట్టి శ్రీనివాసరావు, 3వ వార్డు మెంబర్ బండి శివమణి నాయుడు, చిట్టి సంతోష్, శీరం రమణ తదితరులు వెంటనే ప్రభుత్వం స్పందించి వరి మొదలగు పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

## యువగళంకు మళ్ళీ బ్రేక్



లోకేష్ యువగళం పాద యాత్రకు మళ్ళీ బ్రేకులు పడింది. ఈసారి ప్రకృతి అడ్డుపడింది. మిచౌంగ్ తుపాను నేపథ్యంలో తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం పాద యాత్ర తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురంలో జరుగుతోంది. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తోంది. ముఖ్యంగా పాదయాత్ర సాగుతున్న రూటులోని నియోజకవర్గాలు తుపాను టార్గెట్ అయ్యాయి. అందుకని సోమవారమే యువగళాన్ని నిలిపేస్తున్నట్లు లోకేష్ ప్రకటించారు. పరిస్థితులను బట్టి మళ్ళీ 7వ తేదీన పాదయాత్ర మొదలుపెట్టే అవకాశాలున్నాయి.

తుపాను ప్రభావంతో అవస్థలు పడుతున్న ప్రాంతాల్లోని ప్రజలకు సహాయ కార్యక్రమాలను అందించాలని లోకేష్ పిలుపిచ్చారు. పార్టీలోని నేతలు, క్యాడర్ మొత్తం సహాయ పనుల్లో ఉండాలని ఆదేశించారు. ఒకవైపు సహాయపనుల్లో పాల్గొంటు మరోవైపు యువగళంలో పాల్గొనాలంటే నేతలు, క్యాడర్కు ఇబ్బందులు తప్పవు. అందుకనే పాదయాత్రకన్నా ముందు సహాయ కార్యక్రమాలే అవసరమని లోకోష్ డిసైడ్ అయ్యారు. ఇందులో భాగంగానే తనతో పాటు నడుస్తున్న నేతలు, క్యాడర్ ను సహాయపనులకు మళ్ళించారు.

మామలూగా అయితే పాదయాత్రలో తనతో పాటు నడిచేందుకు నేతలు, క్యాడర్ ప్రయారిటి ఇస్తారని లోకేష్ కు తెలుసు. అందుకనే పాదయాత్రను తాత్కాలికంగా రద్దు చేసుకున్నారు. తొందరలోనే తుపాను తీరందాటే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. అందుకనే మూడురోజులు యువగళానికి లోకేష్ బ్రేక్ ఇచ్చింది. 7వ తేదీన పరిస్థితిని అంచనా వేసుకోవాలని లోకేష్ అనుకున్నారు. మామూలుగా తుపాను పరిస్థితులు ఎలాగుంటాయంటే భారీవర్షాలున్నపుడు సహాయ చర్యలు చేయటం కూడా కష్టమవుతుంది. తుపాను వెళ్ళిపోయి, వర్షాలు తగ్గిపోయిన తర్వాతకానీ సహాయచర్యలు చేపట్టేందుకు వీలుండదు.

భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో జనాలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం, వారికి శిబిరాలు ఏర్పాటుచేసి కనీస వసతులు ఏర్పాటుచేయటంపైనే ప్రభుత్వాలు దృష్టిపెడతాయి. ఈ సమయంలో పార్టీలు, స్వచ్చంద సంస్థల అవసరం ప్రభుత్వానికి ఎక్కువగా అవసరం ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకునే లోకేష్ తన యువగళానికి బ్రేక్ ఇచ్చి పార్టీ యంత్రాంగం మొత్తాన్ని సహాయచర్యల్లో పాల్గొనమని చెప్పింది. ఇంతకుముందు చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా కూడా లోకేష్ రెండునెలలు పాదయాత్రకు బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఐబిఏ జూ. ప్రపంచ బాక్సింగ్లో 17 పతకాలు సాధించిన భారత్



న్యూఢిల్లీ,: యువ బాక్సర్లు పాయల్, నిషా మరియు ఆకాంక్ష 2023లో ఆర్మేనియాలోని యెరెవాన్లో జరిగిన IBA జూనియర్ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో ఛాంపియన్గా నిలిచేందుకు ఆధిపత్య ప్రదర్శనను కనబరిచారు, భారతదేశం 17 పతకాలతో అద్భుతమైన ప్రచారాన్ని ముగించింది.

బాలికల 48 కేజీల ఫైనల్లో పాయల్ ఏకగ్రీవ నిర్ణయం ద్వారా ఆర్మేనియాకు చెందిన స్థానిక ఫేవరెట్ పెట్రోస్యన్ హెఘైన్ను అధిగమించి ప్రతిష్టాత్మక ఛాంపియన్షిప్లో భారతదేశానికి మొదటి స్వర్ణాన్ని అందించింది.

తర్వాత, ఆసియా యూత్ ఛాంపియన్లు నిషా మరియు ఆకాన్షాలు తమ కలల పరుగులను కొనసాగించి, స్వర్ణ పతకాలను స్టైల్గా కైవసం చేసుకోవడం ద్వారా అంచనాలను అందుకున్నారు. నిషా (52 కేజీలు) మరియు అకాన్షా (70 కేజీలు) వరుసగా తజికిస్థాన్కు చెందిన అబ్దుల్లాయోవా ఫారినోజ్ మరియు రష్యాకు చెందిన తైమజోవా ఎలిజవెటాను ఒకే 5-0 తేడాతో చిత్తు చేశారు.

ఇదిలా ఉండగా, చివరి రోజు ఆటలో ఉన్న మరో ముగ్గురు బాలికలు - విని (57 కేజీలు), సృష్టి (63 కేజీలు) మరియు మేఘా (80 కేజీలు) తమ తమ స్వర్ణ పతక మ్యాచ్లలో ఓడిపోవడంతో రజత పతకాలతో సంతకం చేశారు.

బాలుర విభాగంలో సాహిల్ (75 కేజీలు), హేమంత్ (80ం కేజీలు) తమ ఫైనల్స్లో 0-5తో పరాజయం పాలైన తర్వాత రజత పతకాలను భారత్ ఖాతాలో చేర్చారు. జతిన్ (54 కేజీలు) కజకిస్థాన్కు చెందిన తులెబెక్ నురాసిల్తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్లో 1-4తో ఓడిపోయాడు.

26 మంది సభ్యులతో కూడిన ఈ జట్టు మూడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు మరియు ఐదు కాంస్య పతకాలతో సహా 17 పతకాలను సాధించడంతో ప్రతిష్టాత్మక పోటీలో భారతదేశం ఆధిపత్య శక్తిగా నిలిచింది. మొత్తంమీద, 12 మంది భారతీయులు ఫైనల్స్కు అర్హత సాధించారు, ఇది ఈ ఎడిషన్లో ఇతర దేశాల కంటే ఎక్కువ.

బాలికల బాక్సర్ల బంగారు పతకాల సంఖ్య మూడు, కజకిస్తాన్తో సంయుక్తంగా రెండవ ఉత్తమమైనది, రష్యా యొక్క 4 బంగారు పతకాల వెనుక మాత్రమే ఉంది.

**భారతదేశ పతక విజేతలు:**

**బాలికలు:** (బంగారం) పాయల్ (48 కేజీలు), నిషా (52 కేజీలు) మరియు ఆకాంక్ష (70 కేజీలు)

(రజతం) అమీషా (54 కేజీలు), విని (57 కేజీలు), శ్రుష్టి సాథే (63 కేజీలు) మేఘా (80 కేజీలు), ప్రాచీ టోకాస్ (80ం కేజీలు)

(కాంస్యం) నేహా లుంతీ (46 కేజీలు), పరి (50 కేజీలు), నిధి ధుల్ (66 కేజీలు), కృతిక (75 కేజీలు)

**అబ్బాయిలు:** (రజతం) జతిన్ (54 కేజీలు), సాహిల్ (75 కేజీలు), హార్దిక్ పన్వర్ (80 కేజీలు) హేమంత్ సంగ్వాన్ (80ం కేజీలు)

(కాంస్య) సికందర్ (48 కేజీలు)

## 5 వ జోన్ లో బహిరంగ వేలము

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల కొత్త వార్డు నెం 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.22-12-2023, ఉదయం 11.00 లకు 5 వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించ బడునని జోనల్ కమీషనరు ఆర్.జి.వి కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వార్డు నెం. 60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.,8,15,41,46, 48,52,55,56,57 మరియు 58, సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.3,9,13 & 14, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 & 2, వార్డు నెం 41 ములగాడ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.2 & 4, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01 & 02 లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు కళ్యాణ మండపాలు వార్డు నెం 51 (కొత్త వార్డు ) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీది రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగును. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా తెలియజేయడమైనదని జోనల్ కమీషనరు తెలిపారు.

ధరావత్తు మొత్తం డి.డి. రూపంలో మాత్రమే తీసుకోనబడును. ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబందిత కుల ధృవీకరణ పత్రం తహసిల్దార్ జారిచేసినది సమర్పించవలెను. వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆదార్, పాన్ కార్డు సమర్పించవలెను. తదుపరి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం మరియు కార్యాలయము పని దినములలో పర్యవేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలిపారు.

## ఘనంగా ఆళ్ల జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక కోటవీధిలో ఉన్న శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, 83వ వార్డు ఇన్చార్జ్ జాజుల రమేష్, శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ సకల గోవిందా, వైకాపా నేతలు విల్లూరి శివసూరి, ఏ జీవి శ్రీనివాస్, శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి ధర



రాష్ట్రంలో ఉల్లి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. దీంతో సామాన్యులు ఉల్లిని కోయకుండానే కన్నీరు పెడుతున్నారు. దసరా, దీపావళి సమయంలో కిలో ఉల్లి ధర రూ.30 ఉంది. నెల క్రితం కూడా కిలో ఉల్లి రూ.70 నుంచి రూ.80కి పెరిగింది. కేంద్ర ప్రభుత్వం చర్యలు, రైతులు నిల్వ ఉంచిన ఉల్లిని మార్కెట్‌కు తీసుకురావడంతో ఉల్లి ధర కాస్త తగ్గుముఖం పట్టింది. కిలో రూ. 40 నుంచి రూ.50 తగ్గింది.

ఇప్పుడు ఉల్లి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం కిలో ఉల్లి రూ. 80 పలుకుతోంది. గతంలో టమాట ధరతో హడలిపోయిన ప్రజలు ప్రస్తుతం ఉల్లి ధరలతో బెంబేలెత్తుతున్నారు. మెదక్ మార్కెట్లో పది కిలోల బస్తా తీసుకుంటే రూ.800 అంటే కిలోకు రూ.80 చొప్పున, విడిగా కొంటే కిలో రూ. 90 చొప్పున అమ్ముతున్నారు. ఉల్లి ధరలు భారీగా పెరడంతో మిర్చి బండి వద్ద ఉల్లి వేయడం లేదు.

అలాగే చాట్ బండ్ల వద్ద, హెూటళ్లలో ఉల్లి వినియోగం తగ్గించారు. బిర్యానీకి ఆనియన్ సాలడ్ ఇవ్వడం లేదు. హైదరాబాద్ లోని మలకపేట ఉల్లి మార్కెట్ ఉల్లి రాక తగ్గడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి ధరలు పెరగడంతో చాలా మంది ఇండ్లలో ఉల్లిగడ్డల వినియోగాన్ని తగ్గిస్తున్నారు. రెండు, మూడు నెలల తర్వాత ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అటు దేశంలో కూడా ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. కేంద్రం బఫర్ స్టాక్‌ను విడుదల చేసినా ధరలు అదుపులోకి రావడం లేదు. దీంతో కేంద్రం కిలో ఉల్లిని రూ.25కి విక్రయిస్తోంది.

# ప్రభుత్వం తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేలు ఇచ్చి ఆదుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో మిచౌంగ్ తుఫాను వల్ల గాలులకు, వర్షాలకు పంటలు తడిసి నష్టపోతున్న రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మంగళవారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వైపున కరువు, మరొకవైపున తుఫాను వల్ల రైతులు అనేక ఇక్కట్లు పడుతున్నారని, తుఫాను సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని గత వారం రోజుల నుండి వాతావరణ శాఖ మిచౌంగ్ తుఫాను తీవ్రత గురించి హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అలాగే వ్యవసాయ శాఖ అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని నాగ జగదీష్ అన్నారు. పది రోజుల్లో కోయాల్సిన వరి పంట గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న, అనకాపల్లి బుచ్చియ్యపేట మునగపాక సహా అనేక మండలాల్లో వరి చేను నేలకొరిగిందని, భారీ వర్షం పడితే ఈ పంట నీట మునిగి పాడవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. వరిను 9727 ఎకరాల్లో రైతులు కోశారని, 8732 ఎకరాల్లో కుప్పలు వేశారని, నూర్పు చేసిన 1255 మెట్రిక్ టన్నుల ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రైతులు తెలియజేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. ఈ తుఫాను ప్రభావం వల్ల 100 కిలో మీటర్ల వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫానుకు పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు చేపట్ట పోయిందన్నారు.

నష్ట నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, గతంలో మాండూస్, నివర్ వంటి తుఫాన్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆ అనుభవాలను పరిగణలోనికి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. తుఫాన్ పై వారం ముందే సమాచారం ఉన్న రైతులను ఎందుకు అప్రమత్తం చేయలేదని, ఈ ఏడాది అత్యంత భారీ తుఫాను అని హెచ్చరికలు జారీ చేసిన రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని, తీరం దాటే సమయములో రాష్ట్రంలో తుఫాను తీవ్ర ప్రభావం చూపునుందని వాతావరణ శాఖ చెబుతుందని, ప్రస్తుతం సిద్ధంగా ఉన్న వరి, ఆరబెట్టిన ధాన్యం రాశులకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని, ధాన్యం రాశులను కాపాడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రైతులకు అవసరమైన, టార్పాన్లను, గోనే సంచులు పంపిణీ చేయలేదని నాగ జగదీష్ అన్నారు. సముద్రం అల్లకల్లాలంగా మారడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూడుమడక, రాంబిల్లి తీర ప్రాంతం, రేవు పోలవరం, రాజయ్యపేట తీర ప్రాంతం మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు కార్యదర్శి గోకివాడ లోవ కృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి రమణబాబు మాడుగుల తెలుగు రైతు అధ్యక్షులు పేరపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను పట్ల అప్రమత్తంగా ఉన్నాం




**విజయనగరం:** భారీ తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసి, అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారని ఆయన వెల్లడించారు. జెడ్‌పి సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిఎం నిరంతరం అధికారులతో, ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ, తుఫాను ప్రభావాన్ని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తీరప్రాంతంలో హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, ఎటువంటి పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ దళాలను సిద్ధంగా ఉంచారని తెలిపారు.

వాతావరణ శాఖ సూచనలను బట్టి మిఛాంగ్ తుఫాను ప్రభావం మన జిల్లాపై పెద్దగా ఉండే అవకాశం లేదన్నారు. అయితే భారీ వర్షాలు పడవచ్చన్న సూచనలు మాత్రం ఉన్నాయని, కోతకొచ్చిన వరిపంట నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. తడిచిపోయిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధాన్యాన్ని ఆఫ్‌లైన్లో అయినా కొనుగోలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఒక ప్రముఖ పత్రికలో తనను ఉద్దేశిస్తూ పరోక్షంగా రాసిన వార్త తప్పుడు కథనమని, దురుద్దేశంతో కుట్ర పూరితంగా దానిని ప్రచురించారని ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనువాసుల నాయుడు, అంబళ్ళ శ్రీరాముల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ వర్శిటీ వీసీ, రిజిస్టార్‌కు హైకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్




ఏపీలో హైకోర్టు ధిక్కారం వ్యవహారంలో అధికారులపై చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా ఇవాళ రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌కు హైకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. హైకోర్టు ధిక్కార కేసులో వీరిద్దరూ న్యాయస్థానానికి హాజరు కాక పోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే కోర్టు ధిక్కార కేసుల్లో పలువురు ఐఏఎస్‌లకు జైలు శిక్షలు, జరిమానాలు పడుతున్న నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు నివ్వకపోవడంపై సదరు కళాశాల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సదరు ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాలేజీలు హైకోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇవాళ తమ ముందు హాజరు కావాలని రాయలసీమ వర్శిటీ వీసీ, రిజిస్ట్రార్లకు ఆదేశాలు ఇచ్చింది.

అయితే రాయలసీమ వర్శిటీ వీసీ, రిజిస్ట్రార్‌లు తమ ముందు హాజరు కాకపోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరిద్దరికీ నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో సదరు అధికారుల్ని హైకోర్టు ముందు పోలీసులు హాజరుపర్చాల్సి ఉంది. తదుపరి విచారణలో హైకోర్టు వీసీ, రిజిస్ట్రార్ పై ఎలాంటి ఆదేశాలు ఇవ్వబోతోందన్నది ఉత్కంఠగా మారింది. కోర్టు ధిక్కార వ్యవహారంలో హైకోర్టు విచారణకు హాజరు కాకపోవడంపై వీసీ, రిజిస్ట్రార్ అధికారికంగా స్పందించలేదు.

# అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టంగా చెప్పింది: గంటా



ఏపీ రాజధాని అమరావతేనని, కేంద్రం అభివృద్ధి చేయదలుచుకున్న రాజధానుల మాస్టర్ ప్లాన్ లో అమరావతి పేరు ఉందని నిన్న రాజ్యసభలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కౌశల్ కుమార్ ప్రకటన చేయడం తెలిసిందే.

దీనిపై టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు స్పందించారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోమారు స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మీ కళ్లు తెరవండి జగన్ మోహన్ రెడ్డిగారూ అంటూ ఎక్స్ లో వ్యాఖ్యానించారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పును గౌరవించకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవలసిన అవసరం ఏమొచ్చిందని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

చట్టపరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను ఎంచుకున్నారని ఆరోపించారు. ఇలా అమరావతి రైతులను ఇబ్బంది పెడుతూ ఏమి సాధిద్దాం అనుకుంటున్నారు జగన్మోహన్ రెడ్డి అని నిలదీశారు.

"విశాఖలో రుషికొండను బోడిగుండుగా మార్చి సర్వనాశనం చేశారు. రుషికొండపై దాదాపు 500 కోట్ల రూపాయలు సీఎం కార్యాలయానికి వెచ్చించారు. మీకు ఉత్తరాంధ్ర వెనుక బాటుతనం నిజంగా గుర్తుంటే ఈ 4 సంవత్సరాల 8 నెలల పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడే భోగాపురం ఎయిర్ పోర్ట్ గురించి కానీ, రైల్వే జోన్ గురించి కానీ, మెట్రో గురించి కానీ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి కానీ, ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు, తాగునీరు కష్టాలను తీర్చగలిగే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు గురించి కానీ పాటుపడేవారు. ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గుర్తుకొచ్చిందా జగన్మోహన్ రెడ్డి గారు?

మా విశాఖ ప్రజలు అన్ని ప్రాంతాల అభివృద్ధి కోరుకుంటున్నారు కానీ, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే రాజధాని కాదు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులను రోడ్డున పడేశారు. తమకు రాజధాని వద్దంటున్న విశాఖ ప్రజల మనోవేదనను అర్థం చేసుకోకుండా అన్నీ ప్రాంతాల వారిని ఇబ్బంది పెడుతూ మీరు సాధించేది ఏంటో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పండి.

విశాఖ ప్రజలు చాలా తెలివైన వారు. మీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు. మీరు చేస్తున్న మోసాన్ని విశాఖ వాసులు పసిగట్టేశారు. 2024లో మీ ప్రభుత్వ పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని గుర్తుంచుకోండి జగన్ మోహన్ రెడ్డి గారు" అంటూ గంటా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని ఇసుక, మద్యం మాఫియా తో దోచుకుంటున్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** (రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుంటున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అని నేడు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, మైనింగ్ మాఫియాతో రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ లక్ష్యమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు, మంగళవారం అయన పాడేరు పర్యటనకు వచ్చిన సందర్భంగా మొదకొండమ్మ ఆడిటోరియంలో స్థానిక నాయకులు తో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అన్నారు, అమరావతి నుండి విశాఖపట్నం వరకు నాలుగు జోన్లలో జగన్మో హన్ రెడ్డి నలుగురు పంచుకొంటూ దోచుకుంటున్న విధానాన్ని మనం చూస్తున్నాము అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఆయన అంటాడు నాకు వలుంటర్లు ఉన్నారు నేను గెలుస్తాను అని నేను దోచుకున్నాను అవి పంచుకొంటూ ప్రజలకు ఎన్నికల్లో గెలుస్తాను అని దొంగ వోట్లు నమోదు చేసి అవి ఉన్నాయి నేను గెలుస్తాను అని అంటున్నారు జగన్మోహన్ రెడ్డి అని వ్యగ్యాంగా అన్నారు ప్రతిపక్షాలు పై కేసులు నమోదు చేసి భయ బ్రాంతులను చేసి దొంగ ఓట్ల తో గెలవాలని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కలలు కంటున్నారు అని ఆయన అన్నారు ,అల్లూరి సీతారామ రాజు జిల్లాలో అల్లూరి సీతారామ రాజు బ్రిటీష్ వాళ్ళను వెల్లగొట్టిన ఈ గిరిజన ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధులు పుట్టిన గడ్డలో నేడు వైసీపీ పాలన బ్రిటీష్ వాళ్ళను తలదన్నే పాలన నేడు చూస్తున్నారు ఇక్కడ ప్రజలు అని అన్నారు, నేడు ఒక మాజీ ఎస్టీ కమీషన్ చైర్మన్ మైనింగ్ మాఫియా లో ఉంటే మరో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా నేను పంచుకుంటాను ఈ ప్రాంతాన్ని అని మద్యం గంజాయి మాఫియా లో మునిగి తేలుతున్నారు, అని అన్నారు,ఒక ఎమ్మెల్సి మనిషిని చంపి డోర్ డెలివరీ చేస్తున్న విధానం మనం చూశామని ఇది బ్రిటీష్ పాలన కన్నా దారుణంగా వైసీపీ పాలన ఉందన్నారు, గిరిజన ప్రాంతాల్లో క్రిస్టియన్ ఆస్తులు కూడా అన్యాక్రాంతం చెయ్యడానికి వైసీపీ సర్పంచ్ లు సుంకర మెట్ట గ్రామంలో పురాతన దేవాలయ స్థలాన్ని కబ్జాకు రంగం సిద్ధమైంది అని ఆయన అన్నారు, ఇటువంటి దాన్ని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర పార్టీ ఖండిస్తుదని ఆయన అన్నారు. దీనిపై బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు, ఇటువంటి వాటిని బీజేపీ మైనారిటీ మోర్చా వారికి పూర్తి అండగా ఉంటుందని ఆయన అన్నారు, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఆస్తులు బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ఆయన భరోసా ఇచ్చారు, రాబోయే కాలంలో బీజేపీ మైనారిటీ మోర్చా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పోరాటం చేయటానికా రూపకల్పన చేస్తామన్నారు, ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు నూతన బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా కమిటీ ప్రకటన చేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతాడ మోహన్ రావు, రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా షోషల్ మీడియా కన్వీనర్ రఫీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ నాయకులు హేమా నాయక్, రాష్ట్ర బీజేపీ యువమోర్చా నాయకులు మినుములు గోపాల పాత్రుడు బీజేపీ మైనారిటీ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాపిడి రాజు, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ రమణ, రెగం కమలాకర్, ప్రధాన కార్యదర్శి పాంగి సైమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మిలీనియం మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్షకు 1000 మంది ఎంపిక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా నిర్వహించిన MAT (MILLENNIUM APTITUDE TEST-2023) మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్షకు 2562 మంది హాజరైతే 1000 మంది పరీక్షల్లో విజయం సాధించినట్లు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన మొదటి 5 మంది విద్యార్థులకు ప్రకటించిన రీతిలో బహుమతులు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. వీటిలో మొదటి బహుమతి సి.హెచ్ మనోజ్, (గీతం యూనివర్సిటీ) - రూ .50000/- 2వ బహుమతి జి.వి.ఎస్.ఎస్. మధులిత (ఆంధ్ర యూనివర్సిటీ)- ల్యాబ్ టాబ్, 3వ బహుమతి అర్.అర్జున రావు (బాలాజీ డిగ్రీ కాలేజీ)- ట్యాబ్, 4వ బహుమతి వి.అమృత ఖాయ (సితం కాలేజీ)- వాచ్, ఐదవ బహుమతి ఎన్. సంతోష్ కుమార్ (శ్రీ బాలాజీ డిగ్రీ కాలేజీ)- బ్యాగ్, ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 500 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ తో పాటు ఆయా కోర్సుల్లో చేరిన వారికీ 35 శాతం ఫీజు రాయితీ ఇస్తామన్నారు. మిగిలిన 500 ర్యాంకులు సాధించిన వారికి 25శాతం ఫీజు రాయితీ వర్తిస్తుందని వివరించారు. ఈ మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ & జాబ్ ఫెయిర్ )గాది శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా మేనేజ్మెంట్ కేకు కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేసారు. అదేవిధంగా స్కాలర్షిప్ పరీక్షకు సహకరించిన ఆయా మేనేజ్మెంట్ వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ నుంచి 23 ఇండిగో విమానాలు రద్దు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తుపాను కారణంగా విశాఖ నుంచి 23 ఇండిగో విమానాలు రద్దుచేశారు. విమానాశ్రయం పూర్తిస్థాయిలో ఆపరేషన్‌లో ఉంచుతున్నాం అని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ తెలిపారు. అత్యవసర సర్వీసులు, మళ్లింపు కోసం ఏటీసీ 24 గంటలూ పని చేస్తుంది అని అన్నారు. రన్‌వే నవీకరణ పనుల వల్ల రాత్రి 8 వరకే విమానాశ్రయంలో రాకపోకలు సాగిస్తున్నట్లు ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676